

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 14 జనవరి 2026

పేజీలు 12


# గతంలో ప్రజలే తీర్పు ఇచ్చారు.. మళ్లీ ఇస్తారు!



## మంత్రి సత్య కుమార్ యాదవ్

### చెన్నకేశవ స్వామి ఆలయంలో వాహనమంటపానికి శంకుస్థాపన

**ధర్మవరం పట్టణంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో నిర్మించనున్న శ్రీలక్ష్మీరథ మండపం నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా స్వామివారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మంత్రి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ...**

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్**



అత్యంత ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పురాతన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శిథిలావస్థకు చేరుకున్న పాత వాహనమంటపాన్ని తొలగించి, భక్తుల సౌకర్యార్థం నూతన వాహనమంటపం నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషకరం. స్వామివారి కరుణ, కటాక్షాలు ధర్మవరం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, రైతుల పంటలు ఎటువంటి విపత్తులు లేకుండా

03

# పొలాల్లో సంక్రాంతి శోభ



## రైతులు, కూలీలతో సరదాగా గడిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**రైతుల పొలాలకు వెళ్లి అనపకాయలు కొన్న ఎమ్మెల్యే**

**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలోని రైతుల పొలాల్లో సంక్రాంతి శోభ కనిపిస్తోంది. రైతులు పండించిన పంటను మార్కెట్ కు తరలిస్తూ బిబీబిజీగా కనిపించారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగలో భాగమైన అనపకాయల తోటలు రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఎమ్మెల్యే సునీత పండుగ సందర్భంగా రైతుల పొలాల వద్దకు వెళ్లి వారిని పలుకరించారు. గంగంపల్లి దగ్గర రైతు కురుబ లక్ష్మన్న పొలానికి వెళ్లి అక్కడ అనపకాయలు కొన్నారు. రైతులతో పంట దిగుబడులు, ధరలు గురించి ఆరా తీశారు. మరోవైపు కూలీలతో కూడా మాట్లాడుతూ పంటను, దిగుబడుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామాల్లో సంక్రాంతి కళ కనిపిస్తోందన్నారు. భోగి రోజు ప్రధానంగా వండే అనపకాయలు రైతుల పొలాల వద్ద కొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతులకు అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని.. అన్ని వర్గాలవారు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు.

# రంగనాథ స్వామి ఆలయాభివృద్ధికి కృషి

04

## ఎమ్మెల్యే, గుమ్మనూరు జయరాం

భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

బ్రహ్మోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలి






# కింది స్థాయి ఉద్యోగులపై వేధింపులు

## కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగినులు

**గతంలో తాము మెడికల్ కళాశాల ఉద్యోగులమని తెలిపిన బలవంతంగా విధులు నిర్వహించుకుంటున్నారు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కిందిస్థాయి సిబ్బందిపై వేధింపుల పర్వం ఆగడం లేదంటూ మంగళవారం పెద్ద ఎత్తున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన అధికారుల కార్యాలయం వద్ద నిరసనకు ముగ్గురు సిబ్బంది దిగారు. తాము ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తుంటే తమను మూడు నెలల

మిగతా 3లో

# ఎస్పీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు..



## ఆకట్టుకున్న ఎడ్ల బండి, రంగవల్లులు..

**శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో సంక్రాం తి సంబరాలు వైభవంగా జరిగాయి. మంగళవారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కుటుంబ సభ్యులతో పాటు అడిషనల్ ఎస్పీ అంకిత సురాని వేడుకలకు హాజరై భోగి మంటలు వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందికి సంక్రాంతి సంబరాలు పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా ఉత్సాహాన్ని నింపాయి. సాంప్రదాయ దుస్తులలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సాంప్రదాయబద్ధంగా గంగిరెద్దులకు పూజల నిర్వహించారు. అనంతరం భోగి మంటలు చిల్లకట్టే, గోలీలాట , ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి అనేది అందరికీ చెందిన పండుగ అని, సాంప్రదాయబద్ధంగా ఈ పండుగను పోలీస్ కుటుంబాల మధ్య చేసుకోవడం ఎంతో సంతోషం అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సహచరులతో కలిసి పంచుకోవడమే సంక్రాంతి ప్రత్యే కత అన్నారు. సాంప్రదాయ పండుగలను కులాలు, మతాలకు అతీతంగా ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వేడుకలు పోలీసులపై ఉండే విధి ఒత్తిడిని తగ్గించి, మానసిక ఉల్లాసం,

04




# అనంతపురంలో నంబూరి వైన్స్ షాప్‌కు నిప్పు!!

## రూ.3 లక్షల మద్యం దగ్ధం!!

### సీసీ ఫుటేజ్ పరిశీలన!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి సంచలన ఘటన చోటుచేసుకుంది. అనంతపురం నగరంలోని డిమార్ట్ ఎదురుగా ఉన్న నంబూరి వైన్స్ షాప్‌కు గుర్తుతెలియని వ్యక్తి నిప్పు పెట్టి పరారయ్యాడు. ఈ ఘటనలో షాప్‌లో ఉన్న మద్యం బాటిళ్లు, ఫ్రిడ్జ్ పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ. 3 లక్షల విలువైన మద్యం నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. సదరు వైన్స్ షాప్ యజమాని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడిగా, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి వీరాభిమానిగా పేరొందిన వ్యక్తి కావడం గమనార్హం. అర్ధరాత్రి సమయంలో షాప్ వద్దకు వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి నిప్పు పెట్టినట్లు సమాచారం. మంటలు చెలరేగిన విషయాన్ని అక్కడే ఉన్న వాచ్‌మన్ గమనించి వెంటనే యజమానికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి

మిగతా 2లో

## అనంతపురంలో నంబూరి వైన్స్
# షాప్‌కు నిప్పు!!

(మొదటి పేజీ తరువాయి)



తీసుకొచ్చారు. ఘటనపై నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దుండగుడిని గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ఘటనకు గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ కొనసాగుతోంది.

## 108 ఉద్యోగుల సమ్మె 2 వారాలు పాటు వాయిదా

**అనంతపురం, మేజర్ న్యూస్** : 26/1/2026 న సమ్మె లో భాగంగా 18 డిమాండ్ల తో కూడిన అంశాలను 108 నిర్వహణ సంస్థ భవ్య హెల్త్ కేర్ సర్వీస్ వారికి మరియు ఆరోగ్య శ్రీ సీఈవో కి సమ్మె నోటీసు అదించడం జరిగింది. అందులో 15 అంశాలకు సానుకూలంగా స్పందించడం జరిగింది. మిగిలిన 3 అంశాలు ఆర్థిక పరమైన అంశాలు కావున 2వారాలు సమయం తీసుకున్నారు. గనుక హెల్త్ అండ్ ఫ్యామిలీ ప్రిన్సిపల్ సెక్రటరీ చర్చలు అనంతరం వరకు సమ్మె 2 వారాలు పాటు వాయిదా వేయడం జరిగింది. 108 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెను రెండు వారాలపాటు వాయిదా వేసినట్లు వారు వెల్లడించారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించకుంటే మళ్లీ సమ్మెకు వెళతామని హెచ్చరించారు.

## గతంలో ప్రజలే తీర్పు ఇచ్చారు..!

›› మొదటి పేజీ తరువాయి

సమృద్ధిగా పండాలని, యువతకు ఉపాధి అవకాశాలు కలగాలని కోరుకుంటు న్నాను అన్నారు. అనంతరం రైతుల సాగునీటి గురించి విలేకరులతో మాట్లాడుతూ.... రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా అవసరమైన నీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గతంలో జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణంలో రైతుల భూములను అనుమతి లేకుండా స్వాధీనం చేసుకొని, సరైన పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. ప్రస్తుతం ఆ రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రైతులకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించిన తరువాతే ఏ ప్రాజెక్టు అయినా ముందుకు వెళ్తామన్నారు .రైతుల నోట్లో మట్టి కొట్టే విధానాలకు మా ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో నీటి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగం పూర్తిగా నిర్లక్ష్యం పాలయ్యాయని, రైతులను తీవ్రంగా నష్టపరిచారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సందా రాఘవ ఆలయ ఈవో వెంకటేశ్వర్లు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు నిర్వహించిన మండల నాయకులు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెద్దవడుగూరు లో జెసి కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళలు యువతులు బాలికలు పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకుడు దివాకర్ రెడ్డి లు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయడానికి జెసి కుటుంబం ఎన్నో పోటీలను ఉత్సవాలను నిర్వహిస్తుందని అందులో ఈ ముగ్గుల పోటీలు కూడా ఒక భాగమని ఇందులో పాల్గొన్న ప్రతి తెలుగింటి ఆడబిడ్డలకు అభినందనలు తెలిపారు. అనంతరం పోటీలలో విజేతలైన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరెకటిక కార్పొరేషన్ చైర్మన్ హరికృష్ణ రావు మండల టిడిపి నాయకులు చిరంజీవి రామకృష్ణారెడ్డి బాలిరెడ్డి హరినాథ్ రెడ్డిమరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఓబులాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్** : మండలంలోని ఓబులాపురం సమీపంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారు మంగళవా రం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది.. ఉదయం నుంచి అమ్మ వారకు కుంకుమార్చన, గంగపూజ, గోపూజ, ప్రత్యేక హెూమాలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం భక్తులకు అన్నసంతార్పణ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# ప్రైవేట్ స్థలాల్లో జియో ఫెన్సింగ్!!

## అక్రమ ప్రవేశాల కట్టడికి సాంకేతిక కవచం!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** : డిజిటల్ యుగంలో భద్రతా వ్యవస్థలు కొత్త రూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా జియో మ్యాపింగ్ మరియు జియో ఫెన్సింగ్ టెక్నాలజీలు ప్రైవేట్ స్థలాల భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. జియో మ్యాపింగ్ అంటే ఏమిటి? జియో మ్యాపింగ్ అనేది ఉపగ్రహాల డిజిటల్ మ్యాప్స్ సహాయంతో భూమిపై ఉన్న ప్రతి స్థలాన్ని ఖచ్చితంగా గుర్తించి, మ్యాప్‌లో నమోదు చేసే విధానం. భూమి సరిహద్దులు, భవనాలు, రోడ్లు, ప్రైవేట్ ప్లాట్లు అన్నీ డిజిటల్ రూపంలో లభ్యమవుతాయి. జియో ఫెన్సింగ్ అంటే? జియో ఫెన్సింగ్ అనేది ఒక నిర్దిష్ట ప్రదేశం చుట్టూ వర్చువల్ కంచె, ఏర్పాటు చేయడం. ఆ పరిధిలోకి ఎవరైనా అనుమతి లేకుండా ప్రవేశించినా, లేదా బయటకు వెళ్లినా వెంటనే అలర్ట్ వస్తుంది. ప్రైవేట్ స్థలాల్లో వినియోగం ఇప్పటికే అనేక ప్రైవేట్ స్థలాల్లో ఈ సాంకేతికత వినియోగంలోకి వస్తోంది. వ్యక్తిగత ఇళ్లు, అపార్ట్‌మెంట్లు పరిశ్రమలు, గోదాములు వ్యవసాయ భూములు నిర్మాణ స్థలాలు ప్రైవేట్ కార్యాలయాలు.

**ఎలా పని చేస్తుంది?:** ప్రైవేట్ స్థల యజమాని తన భూమి లేదా ఆస్తి సరిహద్దులను జియో మ్యాపింగ్ ద్వారా నమోదు చేస్తాడు. ఆ పరిధిని జియో ఫెన్సింగ్ ద్వారా లాక్ చేస్తారు. ఆ పరిధిలోకి అనుమతి లేని వ్యక్తి మొబైల్, వాహనం లేదా పరికరం ప్రవేశిస్తే, యజమానికి అలర్ట్ సెక్యూరిటీకి సమాచారం అవసరమైతే పోలీసులకు నోటిఫికేషన్ అక్రమ ఆక్రమణలపై




కట్టడి భూముల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు, అనధికార ప్రవేశాలు వంటి సమస్యలకు జియో ఫెన్సింగ్ బలమైన పరిష్కారంగా మారుతోంది. ముఖ్యంగా ఖాళీ స్థలాల విషయంలో ఇది భద్రతా కవచంలా పనిచేస్తోంది. భవిష్యత్‌లో ఉపయోగం రానున్న రోజుల్లో జియో ఫెన్సింగ్‌ను, రియల్ ఎస్టేట్ రక్షణకు లీజ్ భూముల పర్యవేక్షణకు నైట్ సెక్యూరిటీకి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు విస్తృతంగా వినియోగించనున్నారు.

**ముగింపు..**జియో మ్యాపింగ్, జియో ఫెన్సింగ్ టెక్నాలజీలు ప్రైవేట్ స్థలాల భద్రతలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాయి. భూమి యజమానులకు ఇది డిజిటల్ రక్షణ కవచంగా మారుతోంది. భవిష్యత్‌లో అక్రమాలకు తావులేని వ్యవస్థగా ఇది నిలవనుంది.

## యాడికిలో జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో
# సంక్రాంతి ముగ్గుల పోటీలు



**యాడికి, మేజర్ న్యూస్** : తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు సంక్రాంతి పండగ పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణం నందు మంగళవారం ఉదయం సంక్రాంతి హరితలక్ష్మి ముగ్గుల పోటీ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడినది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి 167మంది పాల్గొనగా 17 మంది మహిళలకు నిర్వాహకులు బహుమతులను ప్రధానం చేసినారు. మిగిలిన వారందరికీ కన్సోలేషన్ బహుమతులు ఇచ్చినారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి భూమా నాగరాగిణి హాజరైనారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి భూమా నాగరాగిణి మరియు వారి మిత్రబృందం న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించినారు. సంక్రాంతి హరిత లక్ష్మి పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారి వివరాలు మొదటి బహుమతి ఎం నాగలక్ష్మి, రెండవ బహుమతి సరిత, మూడవ బహుమతి శరణ్య, నాలుగవ బహుమతి శిరీష, ఐదవ బహుమతి రేణుకా దేవి, ఆరవ బహుమతి వనజ, ఏడవ బహుమతి నాగలక్ష్మి, ఎనిమిదవ బహుమతి హేమలత, తొమ్మిదవ బహుమతి శ్రావణి, పదవ బహుమతి రాజేశ్వరి, 11వ బహుమతి అశ్విని, 12వ బహుమతి రాజి, 13వ బహుమతి వర్షిత, 14వ బహుమతి మాధాన ఈశ్వరి, 15వ బహుమతి జోష్న 16వ బహుమతి బిందుమతి, 17వ బహుమతి మౌనిక గెలుపొందారు. బహుమతులు గెలుపొందిన వారికి తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగరాగిణి మరియు దాతలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంనకు సహకరించిన స్పాన్సర్లు దడియాల ఆదినారాయణ, డిపో రాజు అండ్ ఫ్రెండ్స్, గొర్తి రుద్రమ నాయుడు, స్టోర్ డీలర్ల సంఘం, జనసేన సునీల్ కుమార్,టెన్సింగ్ నాయుడు, తిరంపురం నీలకంఠ గుండా నారాయణస్వామి, కూన వెంకటస్వామి గన్నే రమేష్, వంగనూరు రాజశేఖర్, స్టాంపుల సూరి, దేవేంద్ర నాయుడు, సునీత పట్టు వస్త్రాలయం, వద్ది రాజశేఖర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, ఇండ్ల నందగోపాల్, వెలిగండ్ల ఆదినారాయణ, వెలిగండ్ల ఉపేంద్ర కోడూరు చంద్రశేఖర్ రెడ్డి, మారుతి సెల్ పాయింట్, వంకం నాగమయ్య, కుమ్మేత నాగేంద్ర, మారుతి ఎలక్ట్రానిక్స్, విశ్వం, నరేంద్ర డెకరేషన్స్, కద్దీల నాగేంద్రకి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కోడిపందాలు నిర్వహిస్తే తాట తీస్తా
## ఎస్సై ఆంజనేయులు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాలలో ఎక్కడైనా కోడిపందాలు, జూదాలు నిర్వహించిన పాల్గొన్న ప్రోత్స హించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.రాబోవు సంక్రాంతి పండుగను సందర్భంగా ప్రజలకు కోడి పందాలు, టెంకాయ ఆట వంటి జూదల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కోడిపందాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే అటువంటి వారిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుం దన్నారు. కోడిపందాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సంక్రాంతి పండుగను సంప్రదాయ బద్ధంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలకు తెలియజేశారు

## సంక్రాంతి సంబరాలు
## సంతోషంగా జరుపుకోవాలి - ఎస్సై నాగమధు

**కనేకల్, మేజర్ న్యూస్** : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆనందోత్సహాలతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కనేకల్ ఎస్సై నాగమధు తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, నేర నివారణ చర్యలపై ప్రత్యక్ష దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు నైలాన్ లేదా చైనా మంజు వంటి ప్రమాదకర దారాలను వినియోగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇండ్లముందు మహిళలు ముగ్గులు వేసే సమయంలో ద్విచక్ర వాహనదారులు సౌండ్ చేసుకుంటూ అసౌకర్యం కలిగించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలు, జూదము వంటి అ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగకు ఊర్లకు వెళ్లే వాళ్ళు జాగ్రత్తగా ఉండాలని తప్పకుండా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని విలువైన వస్తువులను ఇంట్లో పెట్టుకోవద్దని కోరారు. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ను లేదా డయల్ 100/112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసు వారి నిబంధనలను పాటించాలని, పోలీసువారికి సహకరించాలని కనేకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగమధు కోరుతూ ప్రజలకు కనేకల్ పోలీస్ స్టేషన్ తరపున ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తడి, పొడి చెత్తపై అవగాహన

**బొమ్మనహల్, మేజర్ న్యూస్** : బొమ్మనహల్ మండలం ఉంతకల్లు గ్రామాన్ని ఎంపీడీవో విజయభాస్కర్ మంగళవారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయి ఎల్ టి సి ట్రైనింగ్ నిర్వహణలో భాగంగా డిఆర్పి డిస్టిక్ కోఆర్డినేటర్ శ్రీమతి సౌజన్య, ఎంపీడీవో విజయభాస్కర్, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఏర్పాట్లు పరిశీలించి ట్రైనింగ్ కు వచ్చు సిబ్బందికి వసతి ఏర్పాట్లు పరిశీలించి అనంతరం



గ్రామంలో ఇళ్ల వద్దకు వెళ్లి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ప్రతిరోజు పంచాయతీ సిబ్బందికి అందజేయాల్సిందిగా అవగాహన కల్పించారు.

## గుమ్మనూరు పాలనలో అభివృద్ధికే తప్ప...

# దౌర్జన్యలకు తావులేదు

- ఎమ్మెల్యే

**అభివృద్ధిని చూసి ఓర్వలేక బురద చల్లే ప్రయత్నాలు**

**అసత్యం ఆరోపణలు నమ్మకండి**

**జీఆర్పీ కానిస్టేబుల్ వాసు కార్యకర్త కాదు - పార్టీకి ఎటువంటి సంబంధం లేదు**

**గుత్తి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేఅబశ్రీశ్రీసేందుకు గుమ్మనూరు కుటుంబం శ్రమిస్తారే తప్ప దౌర్జన్యలకు భూ కజ్జాలకు ప్రోత్సాహంచమని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ప్రభుత్వం అండంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అనుచరులు భూకజ్జాలకు పాల్పడుతున్నారని యూట్యూబ్ చానల్ లో అసత్యపు ప్రచారలకు ఖండిస్తు మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేమతాబాద్ గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి తన ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య కారణాల వల్ల సుబ్బారెడ్డి అయిన 10ఎకారల భూమి అమ్ముకొవాలని నిర్ణయించిన తరువాత సదరు భూమి ని చికెన్ శీనా ప్రతాప్ కోటిరూపాయల కొన్నరె తప్ప వాటిని బలవంతంగా తీసుకోలేదన్నారు. బప్పందం ప్రకారం కొటి రూపాయలకు గాను రూ.60లక్షల నగదును సుబ్బారెడ్డికి చెల్లించడం జరిగిందిన్నారు. అనంతరం సుబ్బారెడ్డి కి అయిన భార్య పిల్లలు కుటుంబం మద్యం ఉన్న వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని విబేధాలు వచ్చాయన్నారు. భార్య పిల్లలకు అన్యాయం జరగకుండా వారికి భూమి విక్రయించిన వాటిలో కొంత మేర నగదును చెల్లించారన్నారు. అంతే తప్ప భూమిని దౌర్జన్యంగా కానీ బలవంతంగా తీసుకోలేదు.



**జీఆర్పీ కానిస్టేబుల్ వాసు కార్యకర్త కాదు... ప్రభుత్వంతో ఎటువంటి సంబంధం లేదు :** పట్టణానికి చెందిన జీఆర్పీ కానిస్టేబుల్ వాసు కు ప్రభుత్వం ఎటువంటి సంబంధం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సంబందిత వాసు అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా ప్రభుత్వం ముసుగులో ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం పేరు చేప్పుకుంటు ప్రభుత్వ భూములను కజ్జా చేస్తు అమాయకంగా ఉన్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మధ్య కాలంలో అనంతపురం రోడ్డు నందు ఆర్యవైశ్య కులానికి వారి స్థలాం ముందు ఉన్న అర్ అండ్ బి స్థలాని కబ్జా చేసి తమ స్థలానికి రస్తా లేకుండా చేయడంతో ఆర్యవైశ్య వారు నాదగ్గర కు వచ్చి వాసు అనే వ్యక్తి చేస్తున్న ఆక్రమణలు తెలియజేసి మాకు న్యాయం చేయాలని కొరగా వాటి పూర్వఫలాలు తెలుసుకొని సమస్యను చూడమని తహశీల్దార్ మునిసిపల్ అధికారులను ఆదేశించగా అధికారులు ఆక్రమణలను తొలగించారు, అంతే తప్ప వాటిని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎటువంటి అరాచకాలకు పాల్పడలేందన్నారు. బిసి నాయకుడు ఎదుగుదల చూసి ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని తేలియజేశారు. నా పాలనలో తప్పుడు పనులు చేస్తే ఎంతటి వారినైనా తాట తీస్తా అని హెచ్చరించారు. నేను కానీ మా కార్యకర్తలు కానీ తప్పు చేశారని ఆరోపణలు వసై నన్ను అడగండి అంతే అసత్యపు ప్రచారాలు చెయ్యవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు ఈశ్వర్ సూర్యప్రతాప్, తిమ్మప్ప లాయర్ సోముతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఎస్ఐ హెచ్చరిక



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా బొమ్మనహాళ్ మండలం వ్యాప్తంగా కోడి పందాలు పేకాట వంటి జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బొమ్మనహాల్ ఎస్సై నబి రసూల్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం పరంగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం పరిధిలోని కస్తూర్బా ఈ పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశామని బొమ్మనహాల్ మండల విద్యాధికారి ఎం వీరన్న తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు అప్లికేషన్ను స్వీకరిస్తామన్నారు. ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు సద్వినియోగం చేసుకోండి

- అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి యందు మంగళవారం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహేర్ వైద్యులు తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీనివాసులు రెడ్డీ, పరమేష్ మాట్లాడుతూ ఈ కార్డు విశిష్ట విశిష్టత కలిగి ఉందని, ఒక వ్యక్తి యొక్క ఆరోగ్యం గురించి, వాటి వివరాల గురించి ఈ కార్డు తెలుపుతుందని భారతదేశంలో ఎక్కడైనా గాని ఇది సద్వినియోగం చేసుకోవచ్చని దీనితో దాదాపు 5 లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తిస్తుందని ఈ పథకం అర్హులైన వారు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు కొరకు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయితీ కార్యాలయంలో...

# సంక్రాంతి సందడి

### సర్పంచ్ మోనాలిసా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**వజ్రకరూర్, మేజర్ న్యూస్:** మండల కేంద్రం వజ్రకరూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్రాంతి సందడి నెలకొంది. మంగళవారం పంచాయతీ సర్పంచ్ మోనాలిసా పంచాయతీ, సచివాలయ సిబ్బందితో కలిసి ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పంచాయతీ కార్యాలయ ప్రాంగణం రంగురంగుల రంగవల్లులతో నూతన శోభను సంతరించుకుంది. సర్పంచ్ ఆధ్వర్యంలో రంగురంగుల ముగ్గులు, పొంగలి కుండలు ఏర్పాటుచేసి కార్యాలయంలో పండుగ శోభను తీసుకొచ్చారు. సర్పంచ్ మోనాలిసా ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందితో కలిసి ఆటపాటలతో సందడి చేశారు. పండుగ సందర్భంగా కార్యాలయం ప్రాంగణం ముందు గుమ్మడికాయతో దిష్టి తీసి పండుగ వేళ అందరికీ మంచి జరగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్ టైం ఉద్యోగులకు దరఖాస్తు చేసుకోండి : మండల విద్యాధికారి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కస్తూర్బా పాఠశాలల్లో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ మరియు ఏపీఎంఎస్ పాఠశాల యందు పార్ట్ టైం టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఒక ప్రకటన తెలియజేశారు. సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు జిల్లా వారిగా సమగ్ర శిక్ష కార్యాలయం ద్వారా నిర్వహించబడుతున్న కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో మరియు ఏపీ ఎంఎస్ పాఠశాలలో ఉన్నటువంటి బోధన బోధనేతర సిబ్బంది పోస్టులకు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. కేజీబీవీలో ప్రధాన వంట మనిషి, సహాయ వంట మనిషి మరియు ఏపీఎంఎస్ పాఠశాల యందు పార్ట్ టైం టీచర్ కొరకు ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు మాత్రమే ఈ నెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మండల విద్యా అధికారి కార్యాలయము కనేకల్ నందు దరఖాస్తులను అందజేయాలి తెలిపారు.

## కింది స్థాయి ఉద్యోగులపై వేధింపులు

▸▸ మొదటి పేజీ తరువాయి

గడువుతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కేటాయించారని అయితే తమను తిరిగి పంపమంటే ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మామూళ్ల మత్తులో ఉన్న అధికార యంత్రాంగం తమలాంటి వృద్ధులకు విధులను ఇస్తానుసారంగా కేటాయిస్తూ తమను వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి సంబంధించి గత శుక్రవారం తమను ప్రభుత్వ మెడికల్ కళాశాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు అందాయని అయితే ఇక్కడ తమపై అధికారిగా వ్యవహరిస్తున్న సదరు మహిళ ఉద్యోగిని తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వారు మండిపడ్డారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొందరి వ్యవహారంతో ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్న కనీసం పట్టించుకునే వారే కరువయ్యారని మండిపడ్డారు. ఏకంగా నిరసనలకు వాగ్వివాదానికి దిగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కేటాయించిన ఉత్తర్వులను సైతం దాచిపెట్టి ఇష్టానుసారంగా తమను వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి అదేవిధంగా రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి దృష్టికి తీసుకు వెళ్లేందుకు తమ సిద్ధమవుతున్నామని వారు మండిపడ్డారు. ఇక్కడ మామూలు అందిస్తే చాలా ఆదాయం వచ్చే వార్డుకు కేటాయించడం ఆనవాయితీగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పురుషులకు కేటాయించే వార్డులను సైతం మహిళలకు కేటాయించి తీవ్ర అవస్థలు పెడుతున్నారని మండిపడ్డారు. తమకు న్యాయం చేయకపోతే ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.

## మట్కా బీటర్ అరెస్ట్

- రూ. 12,410 నగదు, మట్కా చీటీలు స్వాధీనం




**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి మండల పరిధిలోని ఆర్డిటి కాలనీలో మట్కా బీటర్ ను అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. ఆర్డిటి కాలనీలో మట్కా ఆడుతున్నట్లు మంగళ వారం సమాచారం రాగా ఎస్సై ధరణి బాబు పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి మట్కా బీటర్ ను అరెస్టు చేసినట్లు తెలిపారు . వారి వద్ద నుంచి రూ. 12,410 నగదు, మట్కా చీటీలు, పెన్నులు స్వాధీనం చేసుకొని కేసు న మోదు చేసినట్లు సీఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎం తటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## దోమల నివారణకు మందు స్ప్రే



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని హాస్టల్లో దోమల నివారణ కోసం మంగళవారం మందు స్ప్రే చేశారు. ఎంపిడివో విజయ భాస్కర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యన్ ఈశ్వరయ్య అధ్వర్యంలో బొమ్మనహాల్ లో అన్నీ హాస్టల్ లో మలేరియా కార్యకర్త భీమా, గ్రామ కార్యదర్శి కృష్ణారావు పారిశుధ్య కార్మికులతో దోమల నివారణ లలో భాగంగా మలతియన్ స్ప్రేయింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హెల్త్ సూపర్ వైజర్ రుక్మిణీ, ఏ ఎన్ యం భాగ్య శ్రీ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొమ్మనహాళ్ డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్ రఘు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల రెవెన్యూ కార్యాలయం డిప్యూటీ తహసిల్దార్ గా ఎన్ రఘు బాధ్యతలు చేపట్టారు. ఈయన డి హీరేహాల్ మండలంలో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డిటి రాయదుర్గానికి బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపినఎమ్మెల్యే

**సంక్రాంతి పండుగ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే**



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేందర్ బాబు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ ప్రజలు సంతోషంగా, జరుపుకోవాలని, నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండడానికి, ప్రశాంతమైన వాతావరణంలో సాంప్రదాయ బద్ధంగా ప్రతి గ్రామంలో విభేదాలకు తావు లేకుండా ప్రజలు కలిసి పండుగను జరుపుకోవాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై నిత్యం ఉండాలని ఆశిస్తూ, ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సంక్రాంతి పర్వదినాన ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

**నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ**



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పర్వదినాన ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ. సంక్రాంతి పర్వదినాన దుర్గాదేవి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ప్రజలు వారి కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలని, నియోజకవర్గ ప్రజలపై దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి, సుఖ సంతోషాలతో ప్రజలు మెలగాలని, నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు మాజీ ఎంపీ తలారి రంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## సంక్రాంతి పండుగకు ఊర్లకు వెలుతున్నారా?

**అయితే తస్మాస్ జాగ్రత్త**

**మండల ప్రజలకు పలు సూచనలు చేసిన ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి**



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగలకు సొంత గ్రామాలకు వెళుతున్నారా? అయితే తస్మాస్ జాగ్రత్త అంటూ పోలీసులు సూచన చేస్తున్నారు... అవేంటో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మాటల్లో పలు సూచనలు ఇలా.. సంక్రాంతి పండుగ సందర్భంగా తమ తమ సొంత గ్రామాలకు వెళుతున్న నేపథ్యంలో తమ ఇంటిని, తమ విలువైన వస్తువులను బ్యాంకులో గాని, బంధువుల దగ్గర గాని ఉండాలని పోలీసులు సూచించారు.. ఎవరైనా గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరించుతున్నట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి కోరారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : ఎస్సై మహేష్



కుందుర్పి(మేజర్ న్యూస్): కుందుర్పి మండల ప్రజలకు ఎస్ఐ మహేష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలప్రజలందరూ సుఖ సంతోషాలతో ఇంటిల్లపాది మంచిఆరోగ్యంతో సంక్రాంతిపండుగ జరుపుకోవాలని తెలిపారు.

## సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ



డి హీరేహాళ్ మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాలలో రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు.. కాల్వ ఫౌండేషన్ ద్వారా ముగ్గుల పోటీలను మహిళలకు పట్టణంలోనే జూనియర్ కళాశాల మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.. హీరేహాళ్ పార్టీ మండల అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు..

*(మొదటి పేజీ తరువాయి)*

నూతనోత్సాహాన్ని పెంపొందిస్తాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలగాలని ఎస్పీ సూచించారు. ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు:- సంక్రాంతి పండుగ సందర్భంగా కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. పోలీసు కుటుంబ సభ్యులు వేసిన రంగవల్లులు (ముగ్గులు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముగ్గుల పోటీలను జిల్లా ఎస్పీ తో పాటు సతీమణి ధరణి అడిషనల్ ఎస్పీ అంకిత సురాని ప్రారంభించారు. కమిటీ సభ్యులు ముగ్గులు పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. లెమన్ స్పూన్, డ్రాయింగ్ పోటీలు, గోళీలు,




బొంగరాలు, చిల్లకట్టే వంటి సాంప్రదాయ ఆటలు నిర్వహించగా, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్పీ పిల్లలతో కలిసి గాలిపటాలు ఎగురవేసి, బొంగరాలు ఆటలలో పాల్గొని అందరిలో ఆనందాన్ని నింపారు. వివిధ పోటీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి వారి పిల్లలకు ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు, అడిషనల్ ఎస్పీఅంకిత సురాని బహుమతులు అందజేశారు.

## సంక్రాంతి పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి

**కోడిపందాలు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేదు : డి.ఎస్.పి రవిబాబు**

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగ ఆనందంగా శాంతియుతంగా జరుపుకోవాలని డి.ఎస్.పి రవిబాబు స్పష్టం చేశారు. పండుగ పేరుతో కోడి పందాలు పేకాట అక్రమ మద్యం వంటి అసంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితిలోనూ అనుమతి లేదని ఆయన హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కొందరు వ్యక్తులు గ్రామ శివారులపొలాల్లో, తోటల్లో కోడిపందాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే మాచారం పోలీసులకు అందిందని డిఎస్పి తెలిపారు. అటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని



హెచ్చరించారు. పండుగ రోజుల్లో ప్రత్యేక పోలీస్ బృందాలు, నిఘా ఏర్పాట్లు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం గస్తీ కొనసాగుతుందని, డ్రోన్ నిఘాతో సహా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు ప్రజలకు కూడా పోలీసులకు సహకరించి ఎవరైన అయినా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సంక్రాంతి పండుగ ఆనందం ఐక్యత సంప్రదాయాల ప్రతీకాగా నిలవాలి గాని, జూదం హింస అసాంఘిక చర్యల పండుగగా మారకూడదని తెలియజేశారు. ప్రజల సహకారంతోనే ఇలాంటి చర్యలకు అడ్డుకట్టు వేయొచ్చని డీఎస్పీ తెలియజేశారు.



## రంగనాథ స్వామి ఆలయాభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే

**గుత్తి, మేజర్ న్యూస్** : పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ బోలికొండ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి నా వంతు పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని తొండపాడు గ్రామంలో మంగళవారం అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈశ్వర్ కు గ్రామ నాయకులు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లే పండుగలో రూ. 8లక్షలు వ్యయంతో మంజూరైన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి చేశారు.

**రంగనాథుని బ్రహ్మోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలి :**

మండలంలోని తొండపాడు గ్రామంలో ఈ నెల 26నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగే శ్రీదేవి భూదేవి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశించారు. దేవదాయశాఖ అధికారిని శోభ అధ్వర్యంలో నిర్వహించన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలకు ఆయా ప్రాంతాల నుండి బారీ ఎత్తున భక్తులు పాల్గొంటారు తద్వారా భక్తులు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు చేయాలన్నారు. తాగునీరు బారీగెట్లు ఏర్పాటు చేయాలన్నారు. అలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి బ్రహ్మోత్సవాలకు సంబంధించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పుణ్యవతి, యంపిడిఓ ప్రభాకర్, మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, టిడిపి నాయకులు చిన్నారెడ్డి యాదవ్ మాజీ అలయ కమిటీ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్, తిమ్మప్ప, రామచంద్ర, ఓం ప్రకాష్ తో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథాన్ని పరిశీలించిన డిఎల్ డిఎల్వో నాగేశ్వరరావు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:**

డి.హీరేహాళ్ మండలంలోని పరిషత్ కార్యాలయం నందు మంగళవారం డి ఎల్ డి వో నాగేశ్వరరావు, ఎంపీడీవో దాసా నాయక్ స్వచ్ఛరథ వాహనాన్ని పరిశీలించారు ఈనెల 17వ తేదీ హీరేహాళ్ లో స్వచ్ఛరథ వాహనం ప్రారంభిస్తున్నట్లు డిఎల్ డివో నాగేశ్వరరావు, మండల అభివృద్ధి అధికా రి దాస నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.












## అనంతపురంలోని మానవత వాలంటరీ ఆర్గనైజేషన్

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం పట్టణ రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, సాయిబాబా ఆలయం, ఆసుపత్రులు మరియు ఫ్లైఓవర్ ప్రాంతాలు వంటి కీలక ప్రదేశాలలో పేదలు మరియు అర్హులైన ప్రజలకు ఉదయం మరియు సాయంత్రం బెడ్‌షీట్‌లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి కో-వైస్ చైర్మన్ నరసింహా రెడ్డి, అధ్యక్షుడు యు. చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి ప్రకాష్ బాబు, డైరెక్టర్లు శ్రీ అనంతయ్య, దివాకర్, తిప్పేస్వామి, శ్రీ గంగిరెడ్డి, నాగ రాజేశ్వరి, కోశాధికారి మేడమ్ మరియు ఆమె భర్త మరియు ఇతర స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు

## రాష్ట్రంలోని ప్రతి ఇల్లు సంక్షేమ అభివృద్ధితో

# సంక్రాంతి శోభతో విరాజిల్లాలి

మంత్రి సత్యకుమార్ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :దరాష్ట్రంలోని ప్రతి ఇల్లు అష్టైశ్వర్యాలు, సంక్షేమ అభివృద్ధితో నిత్యం సంక్రాంతి శోభతో విరాజిల్లా లనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేపట్టిందని రాష్ట్ర వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి లో అత్యంత పుత్రుషత్తులతో నిర్వహించిన మారెమ్మ జాతర మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తుల తో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అతి పురాతనమైన, విశిష్టత కలిగిన సంస్కృతి, సాంప్రదాయాలు ,ఆచార వ్యవహారాలు గిరిజనుల ప్రత్యేకమని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైతం వారి సంస్కృతి సంప్రదాయాలు అనుసరిస్తూ తమ సామాజికవర్గ వారసత్వ సంపదను, విశిష్టతలను భావితరాల వారికి అందించడానికి కృషి చేస్తున్నారని, అందులో భాగంగా ప్రతి ఏటా తమ కులదేవతల జాతరలు నిర్వహిస్తూ వారి సాంప్రదాయాలను గౌరవిస్తూ వారి ప్రత్యేకతలను కొనసాగించడం అభినందనీయమని, అటువంటి విశిష్టమైన కార్యక్రమంలో భాగస్వామిని కావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని గిరిజనులు గిరిజన ప్రాంతాల అభివృద్ధి వారి సాంప్రదాయాలు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు, ప్రణాళికలు, నిధులు మంజూరు చేస్తూ గిరిజన తాం డాలలో మౌలిక వసతులు కల్పనకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అన్నపూర్ణగా, పారిశ్రామిక రంగంలో, అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంచడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు, రైతాంగ సంక్షేమానికి అభివృద్ధికి పాటు పడుతూ రైతాంగానికి అత్యంత ప్రణాధారమైన సాగునీరు అందించడానికి ప్రత్యేక నిధులు, ప్రణాళికలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి భవిష్యత్ తరాల వారిని వాటిలో నిష్ణాతులుగా తీర్చి దిద్దడానికి, ఐటీ రంగ అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వారి శ్రామిక రంగ అభివృద్ధికి ప్రత్యేక కారిడార్ల ఏర్పాటు, చేపట్టడం జరిగింద న్నారు. ప్రభుత్వం చేపడుతున్న వేగవంతమైన పాలనా విధానాలకు ఆకర్షి తులై పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు పెట్టుబడులు పెట్ట డానికి ఉత్సాహంగా రాష్ట్రానికి వస్తున్నార న్నారు. కేవలం 19 నెలల కాలంలో మూడు లక్షల కోట్ల పెట్టుబడులతో 80 లక్షల ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ కల్పన చేపట్టడం జరిగిందన్నారు. ఐటీ రంగ విస్తరణతో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు కేరళలో చేపట్టడం జరిగిందన్నారు. వెనకబడ్డ రాయలసీమ జిల్లాలైన కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో పారిశ్రామిక, ఐటీ రంగాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్, బిజెపి మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ కృష్ణ, ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, జెడ్పిటిసి తిరుమల సేవే నాయక్, తిరుపాల్, దేవుడు నాయక్, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**- హాజరైన తెదేపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు**



**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్రం లోని పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరమని తెదేపా జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా సిఎం సహాయినిదికి దరఖాస్తు చేసుకున్న 142 మంది లబ్ధిదారులకు 34 లక్షల 67, 937 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యల పట్ల ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ సకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరు కావడం జరుగుతుందన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు పెద్ద ఎత్తున మడకశిర నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ని వైసిపి నాయకులు నిర్వీర్యం చేసి పేద ప్రజలను ఆదుకోకుండా ధనార్జనే ధ్యేయంగా పనిచేశారన్నారు.కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ,మంత్రి నారా లోకేష్ అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సకాలంలో చెక్కులను పంపిణీ చేసి మమ్మల్ని ఆర్థికంగా ఆదుకున్నందుకు లబ్దిదారులు వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జడ్పిటిసి లు, సింగల్ విండో అధ్యక్షులు, అన్ని మండల కన్వీనర్లు,చైర్మన్లు,నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి అంటేనే సంతోషం సంబరం ... ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** సంక్రాంతి అంటేనే.సంతోషం, సంబరం, లక్ష్మీదేవి తాండవ మాడే సందర్భమని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర పండుగ సందర్భంగా రాయదుర్గం సోదర సోదరీమణులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్, మెప్మా సిబ్బంది సహకారంతో రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పోటీల సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ, రాయదుర్గం పట్టణంలో అక్క చెల్లెళ్లు అందరికీ ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీకి మంచి స్పందన లభించిందన్నారు. తక్కువ సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించినా 150మంది భాగస్వాములు కావడం చాలా ఆనందదాయకమన్నారు. వచ్చే సంవత్సరాల్లో మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. ఈ సంతోషంలో ఎంత ఎక్కువ మంది పాల్గొంటే అంత ఎక్కువ ఆనందమేస్తుందన్నారు. గతంలో కూడా సంక్రాంతి సంబరాల పేరుతో అనేక వినూత్నమైన కార్యక్రమాలు రాయదుర్గంలో నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జానపద కళారూపాల ప్రదర్శన, భువన విజయం, శతావధానం, తోలుబొమ్మలాట ఇక్కడ నిర్వహించామన్నారు. వాటితో పాటు శ్రీనివాస కళ్యాణం లాంటి పవిత్రమైన భక్తి కార్యక్రమాలు చేశామన్నారు. ఈ కొత్త సంవత్సరం ముగ్గుల పోటీలతో ప్రారంభం చేశామని, రానున్న సంవత్సరాల్లో మరిన్ని భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సంక్రాంతి సంబరాలు చేస్తామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి సహకరించిన ఐసిడిఎస్ అధికారినీ పద్మావతి, మెప్మా అధికారి నారాయణరెడ్డి వారి సిబ్బందికి, పాల్గొన్న మహిళామణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు కాలవ ఫౌండేషన్ తరఫున ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంత రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, రూరల్ కన్వీనర్ హనుమంతు, నాయకులు టంకశాల హనుమంతు, పోరాలు పురుషోత్తం, ఇనాయత్, బండి భారతి, ప్రశాంతి, పద్మజ, సంపత్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో ఘనంగా

# పెద్దమ్మ దేవర మహోత్సవం



బుక్కరాయసముద్రం **మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని రేకులకుంట గ్రామంలో గ్రామదేవత పెద్దమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దమ్మ దేవర మహోత్సవాన్ని కుల మత భేదాలకు అతీతంగా నిర్వహించారు. ఆసాది వారిచే పెద్దమ్మ తల్లి కథను వినిపించి గ్రామంలో దేవర మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. అనంతరం గ్రామంలో విందు ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం గ్రామంలో పురవీధుల గుండా పెద్దమ్మతల్లి మూలవిరాట్ ను ఊరేగింపుగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవాన్ని పురస్కరించుకొని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు, బుక్కరాయసందం సర్కిల్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ప్రథమ బహుమతి పొందిన యువతికి ఘన సన్మానం..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బిల్డర్ సాయి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి పొందిన యువతి ఇందిర ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సోమవారం ముగ్గుల పోటీలు జరగగా దాదాపు 500 మంది మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో ప్రథమ స్థానంలో నిలచిన యువతి ఇందిరా ను సోమవారం రాత్రి 10 గంటల తర్వాత మొదటి విజేతగా ప్రకటించారు. బుక్కపట్నం మండలంలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి చెందిన బాలప్ప కుమార్తె ఇందిర అనంతపురంలో విద్యను అభ్యసిస్తోంది. సోమవారం పుట్టపర్తిలో జరిగిన ముగ్గుల పోటీలలో ఇందిర అనే యువతి ప్రథమ స్థానంలో నిలవగా ఆమెకు నిర్వాహకులు సాయి రమేష్ కుటుంబ సభ్యులు మంగళవారం సాయంత్రం యువతి ఇంటి వద్దకు వెళ్లి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆ యువతిని గ్రామంలో ఊరేగించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి లక్ష రూపాయల తో పాటు గ్రామానికి పేరు సంపాదించిన యువతీ ఇందులోను గ్రామస్తులు అభినందించారు.

## కేజీబీవీ కాలనీలో వసతులు కల్పించాలని మంత్రికి వినతి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** పట్టణ శివారులోని కేజీబీవీ కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలని మంగళవారం మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తండాలో నిర్వహిస్తున్న పెద్దమ్మ జాతరకు పాల్గొనేందుకు వెళుతున్న మంత్రి సత్య కుమార్ కి సిపిఎం నాయకులు వినతిపత్రం అంద జేశారు. సుమారు 20 సంవత్సరాలుగా 300 కుటుంబాలు స్థానిక కాలనీలలో నివసిస్తున్నారని నేటికీ సరైన రహదారులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య సౌకర్యం, వీధి దీపాలు కల్పించకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, కాలనీలో నిర్మించుకున్న ఇళ్లకు డోర్ నెంబర్లు సైతం ఏర్పాటు చేయకపోవడంతో పంచాయితీ సేవలో అందడం లేదని వారు మంత్రి దృష్టికి తెచ్చారు. కాలనీ వాసుల ఇబ్బందులు తొలగించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే కాలనీవాసులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, అల్లా బకాష్, వెంకటరమణ, పలువురు కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ ఊసే ఉండదు..

**వైసీపీ నుంచి టీడీపీలో చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు..**

**సాదరంగా స్వాగతం పలిన ఎమ్మెల్యే సునీత..**



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ ఊసే ఉండదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు 17కుటుంబాల వారు వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ విధానాలు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీరు నచ్చక టీడీపీలో చేరామని వారు తెలిపారు. ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓవైపు అభివృద్ధి, ఇంకో వైపు సంక్షేమాన్ని అందిస్తోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వైసీపీ మోసపూరిత విధానాలతో ప్రజలే కాకుండా ఆ పార్టీ నేతలు కూడా విసిగిపోయారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి ఉండదన్నారు. ప్రజలంతా కూటమి పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# జాయింట్ కలెక్టర్, ఎస్పీలను కలిసిన పరిటాల శ్రీరామ్

**అనంతపురం జిల్లా జేసీ బదిలీ నేపథ్యంలో శ్రీరామ్ భేటి**





ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లతో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. మంగళవారం అనంతపురంలో క్యాంప్ కార్యాలయానికి వచ్చి జేసీని ఆయన ఛాంబర్ లో కలిశారు. తాజాగా ఆయన శ్రీ అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో శ్రీరామ్ కలిశారు. జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను పుట్టపర్తిలోని ఎస్పీలో కార్యాలయంలో కలిశారు. ధర్మవరం నియోజవర్గంలోని పలు అంశాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని శ్రీరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ ను కూడా పరిటాల శ్రీరామ్ కలిశారు. ఆయన సీజీఎంగా పదోన్నతి పొందగా.. పుట్టపర్తి లోని సాయి ఆరామంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంపత్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. జిల్లాలో విశేషమైన సేవలందించారని.. ఇందుకు ప్రజల తరుపున శ్రీరామ్ కృతజ్ఞతలు చెప్పారు. జేసీ, ఎస్పీ, ఎస్ఈలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు.

### పారిశుధ్య కార్మికులకు

# నూతన వస్త్రాలు పంపిణీ



బత్తలపల్లి మేజర్ న్యూస్ :బత్తలపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న 11 మంది పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. మండల ఏబూ రాజ సెల్ అధ్యక్షులు ఉమ్మల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి మరియు మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ముళ్ళగూరు అయ్యప్పల చేతుల మీదుగా 7 మంది మహిళా కార్మికులకు చీరలు, 4 మంది పురుష కార్మికులకు ప్యాంటు, షర్టులను అందజేశారు.

**కార్మికుల వేతనాల పెంపుపై వినతి:**

ఈ సందర్భంగా రాజ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికుల దీనస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వీరికి నెలకు కేవలం 6,000/- రూపాయల జీతం ఇస్తున్నారని, అంటే రోజుకు కేవలం 200/- రూపాయలు మాత్రమే పడుతోందని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులకు నెలకు 12,000/- రూపాయల వేతనం చెల్లించాలని జీవో విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పెరిగిన జీతాల ఫైలును తక్షణమే జిల్లా అధికారులకు పంపి, పెంచిన వేతనాలను అందించాలని మండల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి నెట్టెం రమణ, నాయకులు సురేంద్ర బాబు, రవి, బాల ఆంజనేయులు, రాజ సెల్ ఉపాధ్యక్షులు తిక్కస్వామి, ప్రధాన కార్యదర్శి అక్కిం వెంకటేష్, బోయల నారాయణస్వామి, మండల సదాశివ, బొజ్జప్ప, బత్తల మనోజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

**- టీడీపీ నేత మధు రాయల్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అనంతపురం అర్బన్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంత మంది నాయకులు తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని టిడిపి నాయకులు నలబోలు మధు రాయల్ మండిపడ్డారు. అనంతపురం నగరంలో ఏ చిన్న సమస్య జరిగినా.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ఆపాదించడం సరైనది కాదని హితువు పలికారు. నగరంలోని ఆజాద్ నగర్ లో గల తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నగర మేయర్ గా ఉన్న అమూల్ బేబీ.. మాటలు తప్ప చేసింది ఏమి లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకుపోతుంటే.. చూసి ఓర్వలేని నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో అనేక అవినీతి అక్రమాలు చేసిన మీరా.. నీతులు మాట్లాడేది అంటూ వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. మీ పార్టీలో ఎంతో మంది నాయకులను ఎదగనీయకుండా.. కుట్రపూరిత ఆలోచనలతో వారిని ఇబ్బంది పెట్టిన విషయాలు గుర్తు పెట్టుకోండి అన్నారు. మరోసారి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు జోగి రాజేంద్ర, డీకే రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలే లక్ష్యం

**జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ప్రజలకు అందించే రెవెన్యూ సేవలు సకాలంలో, పారదర్శకంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ధర్మవరం ఆర్డీవో కార్యాలయ సమావేశ హాలులో ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం సమావేశంలో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్స్, పట్టాదారు పాస్పుస్తకాల పంపిణీ, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, రీ–సర్వే, జాయింట్ ఎల్పీఎంల అమలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. తదుపరి జేసి మాట్లాడుతూ రీసర్వే పూర్తయిన గ్రామాలలో ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు చేపట్టనున్న నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీని పక్కగా నిర్వహించాలన్నారు. పౌర సరఫరాల నిత్యవసర వస్తువుల పంపిణీ, దీపం గ్యాస్ పథకం అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు సమర్థవంతంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పిజిఆర్ఎస్ ప్రతి దరఖాస్తును గడువులోగా పరిష్కరించి ప్రజలకు నమ్మకం కలిగించేలా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో మహేష్, సర్వే శాఖ ఏడి విజయశాంతి, డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, సర్వే, పౌర సరఫరాల శాఖ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాల నివారణకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఆర్డీఓ మహేష్, సిడిపిఓ లక్ష్మి**





శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరు కంకణ బద్దలై పనిచేయాలని ఆర్డీవో మహేష్ సిడిపిఓ లక్ష్మీ పేర్కొన్నారు.ధర్మవరం డివిజన్ స్థాయి బాల్య వివాహల నిరోధక అధికారులతో జరిగిన కార్యక్రమంలోమహిళా శిశు సంక్షేమ శాఖ అనుబంధముగా పని చేస్తున్నా సిడిపిఓ లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా ముఖ్య అతిథిగా ఆర్డీఓ మహేష్ హాజరయ్యారు. ఆర్డిఓ మాట్లాడుతూ డివిజన్ లో ఇప్పటి వరకు 67 బాల్య వివాహాలు జరిగినట్లు రిపోర్ట్ కాగా అందులో పది మంది పైన పోలీస్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలిన వాటి గురించి ఎందుకు కేసులు నమోదు జరగలేదు అని వాటిపై ఎక్కువ దృష్టి పెట్టాలనీ ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో బాల్య వివాహల నివారణకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలోమిషన్ వాత్సల్య జిల్లా సమన్వయకర్త మహేష్,సిడిపిఓలు లక్ష్మి, కవిత,చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త కొండప్ప,ప్రొటెక్షన్ ఆఫీసర్లు మురళి, నాగలక్ష్మి, సోసియల్ వర్కర్స్ ఆనంద్, వనజాక్షి,తేజస్విని, కౌన్సిలర్ శివలత, మరియు సిబ్బంది, ఎంపిడిఓలు, యంఈఓలు, పంచాయతీ సెక్రటరీలు,వీఆర్వోలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా కార్యాలయం ముందు ముత్యాల ముగ్గులతో పూలతో సుందరంగా అలంకరించారు. సంక్రాంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్యలు పాల్గొన్నారు. తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి మకర సంక్రాంతి (మకర సంక్రాంతి) అనేది సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజున జరుపుకునే ఒక ముఖ్యమైన పంటల పండుగ. ఇది ఉత్తరాయణం ప్రారంభాన్ని సూచిస్తుంది. రైతులు పంటల కోసం ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతారన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంటిముందు ముగ్గులు భోగి మంటలు పిండివంటలతో సంబరాలు చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి మారడం దాని ప్రధాన అంశం, ఇది ఆరు నెలలు ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. రైతులు తమ పంటల కోత మరియు నూర్పుడి పూర్తి అయిన సందర్భంగా పశువులను పూజిస్తూ సంక్రాంతిని జరుపుకుంటారన్నారు. ప్రకృతి పశువులకు కృతజ్ఞతలు చెప్పుకునే పండుగ సంక్రాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంతో.. జీవితాలను నాశనం చేసుకోవద్దు

- రూరల్ సీఐ శేఖర్
- పోరాటాలే కాదు.. సమాజాభివృద్ధిలో సిపిఐ భాగస్వామ్యం
- జిల్లా సహాయ కార్యదర్శి సి .మల్లికార్జున
- సిపిఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఘనంగా ముగ్గుల పోటీలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జీవితం చాలా విలువైనదని, క్షణిక కోరికలకు ఆవేశాలకులోనై భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని అనంతపురం రూరల్ సీఐ శేఖర్ ప్రజలకు సూచించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలు, సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీలో సిపిఐ రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐ శేఖర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ హాజరయ్యారు. ఈ పోటీలలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి నరేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి సిఐ శేఖర్ మాట్లాడుతూ పండుగలు సంప్రదాయాలకు నిలయమని, ముఖ్యంగా సంక్రాంతి పండుగ పల్లెల్లో రైతులు పండించిన పంటలు ఇంటికి చేరుకోవడంతో.. ఇంటిల్లిపాది సంతోషంగా మూడు రోజులు పాటు జరుపుకునే పండుగని అన్నారు. కాలనీ ప్రజలు అంతా ఐక్యంగా.. ఉండాలని, పిల్లలను బాగా చదివించుకోవాలని సూచించారు. అనవసర గొడవలు, అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్ళవద్దని... యువత సెల్ ఫోన్లకు, మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఒకసారి కేసు నమోదు అయితే.. జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ఎంతో ఘన చరిత్ర ఉన్న పార్టీ సిపిఐ అన్నారు. ఎన్నో భూ పోరాటాలు, పేదలకు ఇళ్లస్థలాలు, కార్మిక, కర్షకుల కోసం ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తూ.. నేడు శతాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకుంటుందని తెలిపారు. సిపిఐ పోరాటాలు లేకపోకుండా.. సమాజ శ్రేయస్సు కోసం కూడా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, అందులో భాగంగానే మత్తు పదార్థాల వినియోగం అనర్థాలపై యువతలో చైతన్యం తీసుకురావడం, అనే అనేక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు. కాలనీలో ప్రజలందరూ కూడా ఐక్యంగా... గొడవలు జోలికి వెళ్లకుండా... సామరస్యంగా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు ప్రోత్సాహక బహుమతులు, పోటీల్లో పాల్గొన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి శారద, సిపిఐ రాప్తాడు నియోజకవర్గం నాయకులు శ్రీకాంత్, ధనుంజయ,రాజు, సదాశివన్ కాలనీ శాఖ కార్యదర్శి రెడ్డప్ప, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## పుడమి అగ్రిమార్ట్ వారి సౌజన్యంతో సంక్రాంతి సంబరాలు



**నార్పల మేజర్ న్యూస్:** నార్పల మండలం గడ్డంనాగేపల్లి గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా గంగమ్మ తల్లి సన్నిధానం నందు నార్పల పుడమి అగ్రిమార్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళల నైపుణ్యాన్ని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సీజనల్ హాస్టల్ నిర్వాహణకు దరఖాస్తుల ఆహ్వానం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని వలస కుటుంబాల పిల్లలు పాఠశాలను మానివేయకుండా సీజనల్ హాస్టల్ నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలు లేదా పొదుపు సంఘాలు దరఖాస్తు చేసుకోవచ్చని అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన సీజనల్ హాస్టల్ కుందుర్పి మండలం ఎనుముల దొడ్డిలో వలస వెళ్లిన కుటుంబాల పిల్లలు 51 బడికి దూరం కాకుండా కాలనుగూన వసతి గృహ నిర్వాహనకు అనుమతి వచ్చిందన్నారు. ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు పొదుపు సంఘాలు ఈ విద్యాసంవత్సరం సీజనల్ హాస్టల్ నిర్వహించేందుకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈనెల 17వ దేవి సాయంత్రం ఐదు గంటల లోపు అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని కోరారు.



## ఎమ్మెల్యే బాలకృష్ణ చొరవతో ఆర్థిక సహాయం అందజేత

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ ఎస్. సడ్లపల్లి లో ఎస్సీ కాలనీకి చెందిన నాగమణి 40 ఆమె గర్భసంచి సమస్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందిందన విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ ఆర్. సునీత వెంకటేష్ రెడ్డి ,బిసి లింగారెడ్డి ఎస్సీ పేద మహిళ మరణించిన విషయం ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేందర్, శ్రీనివాసులు , వీరయ్య మరియు బాలాజీ వెంటనే స్పందించి అంత్యక్రియలకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతి చెందిన నాగమణి కుమార్తె మూడేళ్ల చిన్నారినీ చూసి చలించి పోయారు. అలాగే వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీవాసులు ఎమ్మెల్యే బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

## వేమన జయంతి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

- యుద్ధ ప్రాతిపదికన జయంతి వేడుకల ఏర్పాట్లు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారు పల్లి నందు ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న ఈ ప్రజా కవి యోగి వేమన జయంతి వేడుకలు ఆహ్వాన పత్రికలను మండల నాయకులు, మండల అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలు కుల, మత, పార్టీలకతీతంగా జయంతి వేడుకల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. వేమన జయంతి వేడుకలు ఈనెల 19న కటారు పల్లి నందు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశానుసారం జయంతి వేడుకలు కొరకు వేమన ఆలయం సమీప ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లను నాయకులు



మండల,అధికారులు నేతృత్వంలో పూర్తి స్థాయిలో చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాబురావు , ఎంపీడీఓ రామకృష్ణ, మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, దాసిరెడ్డి ,నరసింహులు (చిన్నోడు), డీలర్ కేశవరెడ్డి,హేమంత్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొబ్బిళ్ళకుంట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండలపరిధిలోని ఆపిలేపల్లి గ్రామంలో బొబ్బలకుంట ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుందుర్పి ఆలయధర్మకర్త సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో ఆలూరు కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రంగురంగుల పూలతో స్వామివారిని అందంగా అలంకరించడం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది. అనంతరం ఉచితఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో ఆలూరు కుటుంబసభ్యులు,గ్రామసర్పంచ్ హసీనాబీ అతావుల్లా,గ్రామపెద్దలు జయచంద్ర,అనేకమంది గ్రామప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు రూ. లక్ష విరాళం ప్రకటించిన ఆర్టీసీ డ్రైవర్ రవి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** రేనాటి వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న మండల కేంద్రంలో విగ్రహ ఏర్పాటుకు దాతలు తమవంతుగా విరాళాన్ని ప్రకటించడం జరుగుతోంది. మండలంలోని డబురువారిపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్, వడ్డెర జాతి ముద్దుబిడ్డ దేరంగుల రవి రూ. లక్ష విరాళం ప్రకటించారు. మండల కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు విరాళం అందజేయడానికి ముందుకొచ్చిన దేరంగుల రవికి సూర్య వంశీయులు, వడియ రాజుల సంఘం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## పట్టపగలే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన దుండగులు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** పంట పొగలే మహిళా మెడలో నుంచి బంగారు గొలుసును గుర్తుతెలియని దుండగులు లాప్ కు వెళ్లారు రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామంలో కిరాణా కొట్టు నిర్వహిస్తున్న బంగారప్ప గారి సునీత మెడలో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి 45 గ్రాముల బంగారు గొలుసుని లాక్కెళ్ళినట్లు ఆమె తెలిపారు పల్సర్ బండిలో వచ్చిన ఇద్దరు యువకులు తమకు కూల్ డ్రింకులో కావాలని అడిగే 100 రూపాయలు ఇచ్చారు వాళ్ళు వారికి తిరిగే చిల్లర ఇచ్చే లోపే మెడలో ఉన్న చైన్లు లాక్కో వెళ్లి పరార్ అయినట్లు ఆమె తెలిపారు గొలుసు విలువ గొలుసు విలువ ఆరు లక్షల పైన ఉందని ఆమె తెలిపారు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని పోలీసులు మాకు న్యాయం చేయాలని ఆమె తెలిపారు పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు దొంగల నుండి అప్రమత్తంగా ఉండాలని మహిళలు ఇంటి వద్దగానే కిరాణి కొట్టు వద్ద గాని దేవాలయంలో మరి ఇతర ప్రాంతాల్లో తమ ఒంటిపై నగలపట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు

## రోడ్డు ప్రమాదంలో కౌన్సిలర్‌కు తీవ్ర గాయాలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం పై తోట వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కౌన్సిలర్ అయినాపురం మంజునాథ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి కుటుంబికులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం సాయంకాలం నాలుగున్నర గంట సమయంలో రాయదుర్గం వైపు నుండి మల కాల్మూరుకు వెళుతుండగా పై తోట వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయపడటంతో స్థానికులు ఆయనను గుర్తించి రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం బళ్ళారి కి తరలించినట్లు వారు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న తోటి కౌన్సిలర్లు ఆస్పత్రి వద్దకు చేరుకొని పరామర్శించారు

## తహశీల్దార్ కార్యాలయం సచివాలయం -2లోకి మార్పు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండల తహశీల్దార్ కార్యాలయం మరమ్మత్తులకు గురైంది. కార్యాలయంలో పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయి. ఈ విషయాన్ని మండల తహశీల్దార్ దేవేంద్ర నాయక్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మండల కేంద్రంలోని సచివాలయం 2 భవనంలోకి తాసిల్దార్ కార్యాలయాన్ని అక్కడికి మార్చుకోవాలని ఆదేశాలు జారీచేసినట్లు తహశీల్దార్ దేవేంద్రనాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయం టు భవనంలోకి తాసిల్దార్ కార్యాలయం మార్చినట్లు పేర్కొన్నారు.

# క్షుద్ర రాజకీయాలు మానుకోకుంటే జగన్‌కు రాజకీయ గల్లంతు

**-రాయలసీమ ఎత్తిపోతలను ఆపించానంటున్న హరీష్ రావు**
**- బీఆర్ఎస్ నాయకుడి వ్యాఖ్యలపై మౌనమెందుకు..?**
**-జగన్ ను, వైసీపీ నాయకులను నిలదీసిన మంత్రి సవిత**
**-స్కిల్ తప్పుడు కేసు అని తెలుగు జాతి నమ్మింది..**
**వారి నమ్మకమే రుజువైంది-మంత్రి సవిత**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:**రాయలసీమను సస్యశ్యామలం చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తుంటే, రాయలసీమ బిడ్డగా సహకరించడం మానేసి, జగన్ విషం కక్కుతున్నారు. స్వార్థ రాజకీయాల కోసం అన్నదమ్ముల్లా ఉండే తెలంగాణ, ఏపీ ప్రజల మధ్య బీఆర్ఎస్ నేతలతో కలిసి చిచ్చుపెడుతున్నారు...కోర్టులో కేసులు వేసి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే ఆపించానని బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు అంటుంటే వైసీపీ బ్యాచ్ ఎందుకు ఖండించలేదు... బీఆర్ఎస్ నేతలతో వారికున్న చీకటి ఒప్పందం ఏమిటి..? .. ఇలా కుట్ర రాజకీయా లకు పాల్పడితే ఇప్పుడున్న 11 సీట్లు కూడా గల్లంతై... నీ చేతిలో ప్రజలు గుండు సున్నా పెట్టడం ఖాయం' అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరిం చారు. పెనుకొండలోని క్యాంపు కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లో మంత్రి సవిత మాట్లాడారు. ఏపీలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోగాని, నదుల అనుసంధానం లో గాని సీఎం చంద్ర బాబు పాత్ర మరువలేనిదన్నారు. ముఖ్యంగా రాయలసీమను సస్యశ్యామలంగా చేయడానికి ఆయన రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమకు జలాలివ్వకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతుంటే, జగన్ ఎందుకు మౌనంగా ఉంటున్నా రని ప్రశ్నించారు. జగన్ అసమర్థత వల్లే రాయలసీమ ఎత్తిపో తల పథకం నిలిచిపోయిందని బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలతో మరోసారి బయట పడిందని మంత్రి సవిత తెలిపారు.

**రాయలసీమకు వరద జలాలివ్వడం అన్యాయమా..?**

వెనుకబడిన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు సముద్రంలో కలిసిపోతున్న గోదావరి వరద జలాలివ్వాలని సంకల్పించారని మంత్రి సవిత తెలిపారు. తమ స్వార్థ రాజకీయాల కోసం వైసీపీ, బీఆర్ఎస్ నాయకులు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ఫిఫ్టీ ఫిఫ్టీ అంటూ కేసీఆర్ చేసిన డిమాండ్లను గట్టిగా తిప్పికొట్ట కుండా మౌనం వహించిన జగన్ రాయలసీమకు, రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధే సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ ముందుంచుతామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

**కడిగిన ఆణిముత్యం సీఎం చంద్రబాబు**

స్కిల్ డవలప్ మెంట్ కేసును ఏసీబీ కోర్టు కొట్టేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసు నుంచి సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటపడ్డారని, నీతికి, నిజాయితీకి నిలువుటద్దం ఆయన అని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనతో ఏపీని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తు న్నారని మంత్రి సవిత కొనియాడారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

# బత్తలపల్లిలో ఘనంగా ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఈ నెల 21వ తేదీ నుండి రెండు రోజుల పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. స్థానిక గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగే హజరత్ హిమామ్ ఏ ఖాశీం గంధం ఉత్సవాలను పురస్కరించుకుని ఈ కబడ్డీ పోటీలను మ్యాట్ పై నిర్వహించనున్నట్లు హజరత్ ఏ హిమామ్ ఏ ఖాశీం ట్రస్ట్ నిర్వాహకులు ముత్యం బాషావలి మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 21వ తేదీన సబ్ జూనియర్స్ బాలుర విభాగం మ్యాచ్‌లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 16 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండి, 55 కేజీల లోపు బరువు ఉండాలని నిబంధన విధించారు. అలాగే సీనియర్స్ విభాగంలో పాల్గొనే వారికి వయస్సుతో సంబంధం లేదని, అయితే 85 కేజీల లోపు బరువు ఉండాలని స్పష్టం చేశారు. పురుషుల విభాగంలో విజేతలకు భారీ బహుమతులు ప్రకటించారు. ప్రథమ బహుమతిగా రూ. 15,000 నగదుతో పాటు విన్నర్స్ ట్రోఫీ, ద్వితీయ బహుమతిగా రూ. 10,000 నగదుతో పాటు రన్నర్స్ ట్రోఫీ అందజేయనున్నట్లు తెలిపారు. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు జాయింట్ విన్నర్స్ కింద చెరో రూ. 5,000 నగదు బహుమతిగా ఇస్తామని, ఇదే పద్ధతి జూనియర్స్ విభాగంలోనూ కొనసాగుతుందని వివరించారు.




పోటీల్లో పాల్గొనే ఆసక్తి కలిగిన జట్లు ఈ నెల 19వ తేదీ సాయంత్రం లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. జూనియర్స్ విభాగంలో కేవలం 12 జట్లకు మాత్రమే అవకాశం ఉంటుందని, సీనియర్స్ విభాగం వారు రూ. 500 ఎంట్రీ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర పూర్తి వివరాల కోసం 9100345930 లేదా 8522991993 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

## అనంతపురంలో
# హత్య కేసు ఛేదింపు

**- వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు.-మేకల వంశి అరెస్ట్ .**
**-పాత కక్షలే ప్రాణాంతకం.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.**అనంతపురం పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. రుద్రంపేట, చంద్రబాబు కొట్టాల ప్రాంతానికి చెందిన బోయ అంజినేయులు హత్య కేసులో ముద్దాయి మేకల వంశి (29)ను అనంతపురం 1 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.

కర్ణాటక రాష్ట్రం బల్లారి టౌన్‌కు చెందిన మేకల వంశి, తండ్రి వీ. బాబు, మిల్లర్ పేట్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇతడిపై జతీ.చీశీ.11/2026, సెక్షన్ 103 దీచీా కింద కేసు నమోదు చేశారు.

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అనంతపురం టౌన్ డీఎస్పీ శ్రీనివాస రావు పర్యవేక్షణలో, 1 టౌన్ సీఐ. వెంకటేశ్వర్లు నేతృత్వంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సేకరించిన సమాచారం ఆధారంగా 13-01-2026 ఉదయం 11 గంటలకు అనంతపురం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పెర్రర్ విగ్రహం సమీపంలో ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

**కేసు నేపథ్యం..**

మృతుడు బోయ అంజినేయులు అనంతపురం మున్సిపాలిటీలో గ్యాంగ్ కూలిగా పనిచేస్తూ, ప్రస్తుతం తాడిపత్రి బస్ స్టాండ్ సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్ద వాచ్‌మన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. అదే చోట వాటర్ వాల్వ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న మేకల వంశితో గతంలో చిన్నచిన్న గొడవలు జరిగి, ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి.

ఈ నేపథ్యంలో 08/09-01-2026 అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో మళ్లీ ఇద్దరి మధ్య గొడవ చోటు చేసుకుంది. పాత కక్షలను మనసులో పెట్టుకున్న మేకల వంశి, అంజినేయులును హతమార్చాలనే ఉద్దేశంతో పక్కనే ఉన్న రాయితో తలకు, ఎడమ చెవికి బలంగా కొట్టడంతో అంజినేయులు అక్కడికక్కడే మృతి చెందాడు.హత్య అనంతరం పరారీలో ఉన్న ముద్దాయిని పట్టుకోవడంలో పోలీసులు విజయవంతమయ్యారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను కోర్టు ఎదుట ఉంచనున్నట్లు పోలీసులు తెలిపారు.



## ప్రశాంతంగా
# సంక్రాంతి జరుపుకుందాం

**-- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సత్య కుమార్ యాదవ్**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం ధర్మవరం పట్టణంలోని గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ భోగి మంటలు, పాల పొంగులు, హరిదాసు--గంగిరెద్దు ప్రదర్శనలు, ఎద్దుల బండ్ల ప్రదర్శనలు, గ్రామీణ కుటీరాల ఏర్పాటు, సంప్రదాయ క్రీడల పోటీలు, ముగ్గుల పోటీలు, కీలు గుర్రాలు, గురవయ్యలు, ఊరుములు, చిల్ల కట్టె ఆటలు, కోడి పందాలు, రాతిదూలం లాగుట, ఇసుక సంచులను ఎత్తే పోటీలు తదితర పలు గ్రామీణ సంప్రదాయాలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు సైతం ఆనందంగా పాల్గొనేలా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... సంక్రాంతి మన సంస్కృతికి ప్రతీక. ఈ పండుగను ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఒక ప్రశాంతమైన, సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలి. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, సంప్రదాయాలను కాపాడుకుంటూ, పరస్పర సౌభ్రాతృత్వంతో పండుగను నిర్వహించుకోవాలని ప్రజలకు విన్నవించారు.



# ఎగ్జిబిషన్ నిర్వహించాలంటే ఎమ్మెల్యే అనుమతి కావాలా?

**పక్రుద్దీన్ పై దాడి అమానుషం**
**నగరంలో దౌర్జన్యాలు పోలీసులకు కనపడవా.?**
**యునైటెడ్ జే ఏ సి నేతల విమర్శలు.**



**అనంతపురం, మేజర్ న్యూస్** నగరంలో ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫక్రుద్దీన్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులు దాడి చేయడం అమానుషమని యునైటెడ్ జే ఏ సి నేతల ఖండించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు పక్రుద్దీన్ పై అర్బన్ ఎమ్మెల్యే అనుచరులు దాడి చేసిన నేపథ్యంలో మంగళవారం యునైటెడ్ జేఏసి నేతలు బాధితుడు ఫక్రుద్దీన్ ను పరామర్శించి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని మైనార్టీ యునైటెడ్ జేఏసి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి. జాఫర్, మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా పక్రుద్దీన్ ఎక్జిబిషన్ లను ఏర్పాటు చేసి ప్రజలకు వినోదాన్ని అందించడమే కాకుండా అనేకమందికి ఉపాధి కల్పిస్తున్నారన్నారు. నగరంలో అన్ని శాఖల అధికారులతో అనుమతి తీసుకుని ఎగ్జిబిషన్ నిర్వహిస్తుంటే టికెట్ లేకుండా వెళ్లాడమే కాకుండా దౌర్జన్యం చేయడం ఐదేమని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే పేరు చెప్పి దాడి చేయడమే కాకుండా ఎమ్మెల్యే అనుచరుడు గంగారాం ఫోన్ లో అసభ్యంగా దూషించడమే కాకుండా తమకు రూ. 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎగ్జిబిషన్ నిర్వహించాలంటే ఎమ్మెల్యే అనుమతి ,గంగారాం అనుమతి కావాలా అని ప్రశ్నించారు. ఇందుకేనా మీకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించినదని ఆయన మండిపడ్డారు. మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ నగరంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముస్లిం మైనారిటీలపై కక్ష సాధింపులు అధికమయ్యాయని ఆయన విమర్శించారు. కూటమి పాలనలో దాడులు,దౌర్జన్యాలు,డబుల్ రిజిస్ట్రేషన్ లు ,జీపీఏ లు మార్చి ఆస్తులు కొల్లగొట్టడం వంటి అరాచక ఘటనలు పెరిగిపోయినా పోలీసు యంత్రాంగం కళ్ళు మూసుకుని ఉందా అని ప్రశ్నించారు. కమలా నగర్ ముస్లిం మహిళ నివసిస్తున్న స్థలం కూల్చివేత, తనను మేయర్ పదవి నుంచి దించివేసే కుట్ర చేయడం,నేడు ఫక్రుద్దీన్ పై దాడి చేశారని ముస్లిం మైనారిటీలు అంటే మీకు అంత చిన్న చూపా అని ముస్లిం మైనారిటీలు ఇక్కడ జీవించకూడదా అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎందరో ఎమ్మెల్యేలుగా,ఎంపిలుగా పని చేసినా ఇలాంటి దౌర్జన్యాలు,కబ్జాలు,అక్రమ వసూళ్లకు పాల్పడలేదని పోలీసులు స్పందించి వీటిని కట్టడి చేయాలని ఆయన సూచించారు. అదే విధంగా ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో ఇలాంటి వారికి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ వక్స్ బోర్డు చైర్మన్ రిజ్వాన్, వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, అడ్వకేట్ లక్ష్మన్న, మాజీ ఎస్టియు నాయకులు రామన్న, ఏఐ వైఎఫ్ రాష్ట్ర నాయకులు సంతోష్ కుమార్, హాజీపీరా, శర్మస్ వలి, బంగారు భాష, జావీద్, జె. ఎం. భాష, చాంద్ భాషా, ఎగ్జిబిషన్ ఫక్రుద్దీన్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా తరలిపోతున్న అక్రమ ఇసుక

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అక్రమ ఇసుక రవాణా**





శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని తరిమెల గ్రామ సమీపం నుండి గుట్టుచప్పుడు కాకుండా అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఈ విషయంకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివరాలోకి వెళితే శింగనమల మండలం తరిమెల సమీపంలోనిపెన్నానది నుండి ప్రతిరోజు జేసీబీ,హిటాచీల సహాయంతో టిప్పర్లు,ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా దారులు ఇసుకను తరలిస్తున్నారు. నది గర్భాన్ని తొలుస్తూ ఇసుక మాఫియా కొనసాగుతున్నదని ప్రజలు,రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పగలు,రాత్రి, తేడా లేకుండా యథేచ్ఛగా ఇసుకను తరలించుక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని తరిమెల, నిడనవాడ రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని లేదంటే ఆందోళనలు చేపడతామని రైతుల హెచ్చరిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్ రాయపురం గ్రామంలో నూతన ఆలయ నిర్మాణం

## దుర్గాదేవి ప్రతిష్టాపనకు ఆహ్వానం





గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండలం యస్ రాయాపురం గ్రామం లో నూతనంగా నిర్మించిన దుర్గదేవి ఆలయం విగ్రహ ప్రతిష్టాపన కు ముఖ్య అతితులుగా మాజీ మంత్రివర్యులు శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి,మాజీ శాసనసభ్యులు సుధాకర్ మడకశిర తాలూకు,కుంచిటిగా వక్కలిగా చైర్మన్ మరియు రొళ్ళ జడ్పిటిసి అనంతరాజు ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించటం జరిగింది. ఇతర పార్టీ ముఖ్య నాయకులకు ఆహ్వానం పలుకుతూ ఈ కార్యక్రమంలో దుర్గాదేవి ప్రతిష్టాపనకు ఎస్ రాయపురం గ్రామపంచాయతీ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక సర్పంచ్ పులి రాజు, ఎంపీటీసీ సభ్యులు కరియన్న, సీకే పనింద్ర, పులి రాజు, రఘునాథ్, ఈరన్న తదితర నాయకులు పాల్గొని ప్రత్యేకంగా ఆహ్వానించినారు.

# బండి కిష్టప్ప మనవడు పుట్టినరోజు వేడుకలు



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు బండి కిష్టప్ప ముద్దుల మనవడు పుట్టినరోజు సందర్భంగా బొమ్మనహాల్లో వన్నప్ప నివాసంలో మంగళవారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పెనుగొండ సీఐ బోయ శేఖర్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మవారికి వైభవంగా ధనుర్మాస పూజలు



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజాము నుంచే వాసవి మాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయాన్ని పూలతో, దీపాలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా గోదాదేవి ఆండాళ్ చరిత్రను పండితులు భక్తులకు చదివి వినిపించారు. ఆండాళ్ అమ్మవారి భక్తి, భగవంతునిపై ఉన్న అచంచల విశ్వాసాన్ని వివరిస్తూ ధనుర్మాస ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వాసవి మాతకు ప్రత్యేక అలంకరణలు చేసి మహా హారతి నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ధనుర్మాసంలో నిర్వహించే ఈ ప్రత్యేక పూజల వల్ల సకల శుభాలు కలుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు ముంటిమడుగు ప్రసాద్, వాసవి స్కూల్ ముంటిమడుగు వినోద్ కుమార్ పాల్గొన్నారు. ధనుర్మాస పూజలు ప్రశాంత వాతావరణంలో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు .

# ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు...

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రా ంతి పర్వది నాన్ని ఘనంగా జరుపు కు న్నారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంక్రాంతి ప్రత్యేక ముగ్గుల పోటీలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి దంపతుల సమక్షంలో నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు జడ్జిలుగా ఉపాధ్యాయులు కరుణ, లత, వీరనారమ్మ వ్యవహరించి పర్యవేక్షణ వహించారు. ధర్మవరం పట్టణానికి చెందిన మొత్తం 115 మంది మహిళా పోటీదారులు ఈ ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు మాస్టర్‌తో కలిసి డాన్సులు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు ప్రత్యేకంగా బుక్ , పెన్‌లను అందజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలు ప్రథమ బహుమతి కే. పద్మావతి 10016/- ద్వితీయ బహుమతి కే. ప్రసన్నలక్ష్మి 5016/- తృతీయ బహుమతులు ఎస్. సాయి సుష్మ, సాయి కీర్తి 2016/- పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతి క్రింద హాట్ బాక్స్ లను దంపతుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మహిళలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేతన్న నేస్తం నిధులు వెంటనే విడుదల చేయాలి

**- ఏపీ చేనేత కార్మిక సంఘం వినతి**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్రంలో చేనేతలకు నూతన నేస్తం నిధులు వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం ధర్మవరం ఆర్టీవో కు విన్నవించారు. ఈ సందర్భంగా చేనేత నాయకులు జింక చలపతి మాట్లాడుతూ చేనేత కార్మికులు అత్యంత దయనీయమైన పరిస్థితులలో ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు సంక్షేమం గురించి చేస్తున్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనీ వారు విమర్శించారు. చేనేత కార్మికులకు ఆర్థిక ఆసరాగా నిలవాల్సిన 'నేతన్న నేస్తం' పథకం నిధులు గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయాయి. ముడి సరుకులు కొనుగోలు చేయలేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు చేనేత రిజర్వేషన్ చట్టాన్ని యజమానులు ఉల్లంఘిస్తున్నా, చేనేత మరియు జౌళి శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. గత రెండు సంవత్సరాల 'నేతన్న నేస్తం' బకాయిలను వడ్డీతో సహా వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలనీ. నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమల రాయితీలను రద్దు చేసి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి. చేతి వృత్తిదారులందరికీ' విశ్వకర్మ' యోజన పథకం రుణాలు మంజూరు చేయాల ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు వెంకట్ నారాయణ వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంబా భవాని దేవాలయంలో

# ముగ్గుల పోటీలు

– గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేసిన ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందే శారద భాయ్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణం లోని పుట్లూరు రోడ్డు నందు ఉన్న శ్రీ అంబాభవాని దేవాలయంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలను మంగళవారం నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలలో దాదాపు 23 మంది మహిళలు పాల్గొన్నారు. ఇందులో ముగ్గురు విజేతలుగా ప్రథమ, ద్వితీయ,తృతీయ నగదును బహుమతులుగా అందజేసి మిగిలిన 20 మందికి చీరలను అందజేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఆదోని మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందే శారదాబాయి దంపతులు హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వకులసాలి సమాజం అధ్యక్షులు కాంబ్లె నాగేష్, స్వకులసాలి సమాజం తాడిపత్రి ప్రెసిడెంట్ చంద్రశేఖర్,స్వకులసాలి సమాజం మహిళా మండలి ప్రెసిడెంట్ శారదాబాయి, చంద్రకళ, లక్ష్మీ మరియు పెద్ద ఎత్తున స్వకులసాలి సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# అనంతపురంలో యువతి మిస్సింగ్

● ఆచూకీ కోసం గాలింపు ● త్రీటౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో యువతి అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. నాదీ నగర్, ఆరవ రోడ్డు పరిధిలో నివాసం ఉంటున్న వడ్ల హేమలత (23) అనే యువతి ఈ రోజు తెల్లవారుజామున ఇంటి నుంచి కనిపించకుండా పోయింది.భర్త కమ్మర తేజతో కలిసి నివాసం ఉంటున్న హేమలత, ఈ రోజు ఉదయం మూడు గంటల నుంచి నాలుగు గంటల మధ్యలో, ఇంట్లో కుటుంబ సభ్యులంతా నిద్రిస్తున్న సమయంలో, ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో హేమలత వంగ పూత కలర్ పంజాబీ డ్రెస్, దానిపై నలుపు రంగు చున్నీ ధరించి ఉన్నట్లు తెలిపారు. ఆమె ఎత్తు నాలుగు అడుగుల 9 అంగుళాలు, చామన చాయ్ రంగు కలిగి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న అనంతపురం మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతి ఆచూకీ కోసం పలు కోణాల్లో విచారణ కొనసాగిస్తూ, సీసీటీవీ ఫుటేజీల పరిశీలనతో పాటు సమీప ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. యువతి గురించి ఎవరికైనా ఏవైనా వివరాలు తెలిసినట్లయితే వెంటనే క్రింది నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.

CI : 9490618679, SI : 9346917115

యువతి సురక్షితంగా తిరిగి రావాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల నాయకుల

# ఎంపికపై హర్షం







**నల్లమాడ, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీలో కష్ట పడిన నాయకులు గుర్తించి పార్టీ పదవులు ఎంపిక చేయడం జరిగిందని అందులో భాగంగానే పుట్టపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చొరవతో మండలం వైఎస్ఆర్సిపి పలు విభాగాలకు యువ నాయకత్వాన్ని యువకులను ఎంపిక చేశారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేసి 2029 లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ నాయకత్వం చూడాలన్న సదుద్దేశంతో పుట్టపర్తి నియోజక వర్గంలోని నాయకత్వాన్ని ఎంపిక చేసినట్లు నాయకులు స్పష్టం చేశారు. దొన్నికోట గ్రామానికి చెందిన వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షులుగా బసినేని సిద్ధార్థ, సుబ్బరాయునిపల్లి గ్రామానికి చెందిన కలిమి శెట్టి లక్ష్మీనారాయణ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా, బొగ్గలపల్లి గ్రామానికి చెందిన బసెట్టి నాగరాజును బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, చేనేత కార్మిక సంఘం కార్యదర్శిగా రాగినేని వెంకటశివనాయుడు, అదేవిధంగా ఆంజనేయులు, ఆసాది శంకరులను ఎస్టీ సెల్ అధ్యక్షులుగా, నేరాలు వంక తండాకు చెందిన బానోతు రాజేంద్ర నాయక్ ఎంపిక చేయడం పట్ల పలువురు వైఎస్సా ర్సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పొరకల రమణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, నాగరాజు నాయుడు, నారాయణస్వామి, క్రాంతి కుమార్ గౌడ, ఆసాది శ్రీనివాసులు తదితర నాయకులు ఉన్నారు.

# ఆకతాయిలపై చర్యలు చేపట్టాలి

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** హిందూ సంస్కృతి సాంప్రదాయాలలో అత్యంత విశిష్టత కలిగిన సంక్రాంతి పర్వ దినాలలో ఎటువంటి ఆకతాయి చర్యలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్ మంగళవారం స్థానిక పోలీసులకు వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరం సంక్రాంతి పర్వదినాలలో గుర్తు తెలియని దుండగులు రాత్రి సమయంలో ఇళ్ళ ముంగిట వేసిన రంగవల్లులు, గొబ్బెమ్మలను ధ్వంసం చేసి చెరిపి వేశారని, తద్వారా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొందని, అటువంటి పరిస్థితి నెలకొనకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చేసే ఇటువంటి ఆకుతాయి పనుల వలన సమాజంలో అల్లర్లు, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేష్, శరత్ కుమార్ రెడ్డి, దేశ నారాయణ, శివకుమార్, నాగ భూషణ, గంగులప్ప, లక్ష్మీనారాయణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని నాగలాపురం గ్రామానికి చెందిన నవీన్ కుమార్ (19) బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. నవీన్ కుమార్ డిగ్రీ చదువుతూ సంక్రాంతి సెలవులపై ఇంటికి రాగా మన కుటుంబ పరిస్థితులు బాగా లేకుండాతో కూలి పనులకు వెళ్లాలని తల్లి సూచించడంతో మనస్థాపానికి గురై గ్రామ సమీపంలోని తోటలోకి వెళ్లి పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడడంతో స్థానికులు గుర్తించి చికిత్స కై పామిడికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు అనంతపురం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలియజేశారు

## ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ గా బాలవెంగముని యాదవ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక పాత ఊరికి చెందిన బాలవెంగముని యాదవ్ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చాసోషల్ మీడియా కన్వీనర్ గా జిల్లా పార్టీ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. తనపై నమ్మకం ఉంచి తనకు సోషల్ మీడియా కన్వీనర్ గా ఎంపిక చేసిన పార్టీ అధిష్టానానికి, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కు, బిజెపి నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, పార్టీ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి, ఓబీసీ మోర్చా చేపట్టే కార్యక్రమాలు అన్ని వర్గాల వారికి సకాలంలో అందించడానికి తన వంతు కృషి చేస్తానని బాలవెంగముని యాదవ్ తెలిపారు.

ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సమ్మెను

# జయప్రదం చేయండి

– సిఐటియు పట్టణ కన్వీనర్ గా బాబ్ జాన్



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎల్ నరసింహులు హాజరై..ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీ జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాలతో శాశ్వత ఉద్యోగాలను కుదిస్తు న్నాయన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడుతు న్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు ఇచ్చాయన్నారు. కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం 24 మందితో సిఐటియు కదిరి పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. కదిరి పట్టణ కన్వీనర్ గా బాబ్ జాన్, శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ గా లక్ష్మీదేవి ఎన్నికయ్యారు.

# అక్రమ స్థలాలు తొలగింపు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్నవడుగూరు గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో వంక పోరంబోకు స్థలాలు ఆక్రమించిన 11 మంది అక్రమ స్థలాలను జెసిబి సాయంతో ఖాళీ చేయించారు. తాసిల్దార్ ఉషారాణి వివరణ కోరగా చిన్నవడుగూరులోని 111 సర్వే నెంబర్ నందు 3.33 ఎకరాల స్థలం ఉండాల్సి ఉండగా ఆక్రమణదారులు 11 మంది దాదాపు ఒకటిన్నర ఎకరం స్థలం ఆక్రమించారని వారికి గతంలోనే నోటీసులు ఇచ్చామని ఆక్రమణదారులు సమయం ఇచ్చినప్పటికీ ఖాళీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆర్డిఓ కోర్టు ద్వారా కూడా పొజిషన్ సర్టిఫికెట్ తెచ్చుకోలేదని అధికారుల ఆదేశం మేరకు చర్యలు చేపట్టినట్లు తాసిల్దార్ ఉషారాణి పేర్కొన్నారు. ఈ సంఘటనలో ఎస్సై ఆంజనేయులు తన సమయస్ఫూర్తితో ఇరువర్గాలను శాంతింపజేసి రెవెన్యూ వారి చర్యలకు ఎటువంటి ఆటంకం కలగకుండా బందోబస్తు నిర్వహించారు.



### గుండెపోటుతో వైసిపి మండల కన్వీనర్

# పూల ప్రసాద్ మృతి

### నివాలర్పించిన పలు పార్టీల నాయకులు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల వైసీపీ పార్టీ మండల కన్వీనర్ పూల ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారు.ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు కిమ్స్ సవీరా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గత రాత్రి పూల ప్రసాద్ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న వైసీపీ శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్,వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య,సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూల ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పూల ప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసాను కల్పించారు. పూల ప్రసాద్ మృతికి నివాలర్పించిన దండు శ్రీనివాసులు....శింగనమల మండల వైసీపీ కన్వీనర్ పూల ప్రసాద్ భౌతికాయానికి శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాలర్పించారు. పూల ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆదేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఆయకట్టు చైర్మేన్ బోయ సత్యనారాయణ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి,టిడిపి నాయకులు దాసరి గంగాధర్,



బండి పరశురామ్,చలమయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు వీరాంజనేయులు,డీలర్ మసూద్ వలి,బోయ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ మండల కన్వీనర్ కు నివాలర్పించిన టిడిపి మండల కన్వీనర్ ....శింగనమల వైసిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందగా శింగనమల మండల టిడిపి కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు పూలమాలలు వేసి నివాలర్పించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ,పెరవలి సర్పంచ్ ఉప్పర రాజు నాయకులు గుత్తా ఆదినారాయణ,సీ. వెంకటేష్, కుళ్ళాయప్ప, వెంకట రాముడు, కొయ్యగూర పెద్దన్న, డీలర్ చెన్నయ్య, రత్నమయ్య,అట్టే ధనుంజయ్య, బండి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. పూల ప్రసాద్ మృతికి నివాలర్పించిన సాకే హరి..శింగనమల మండల వైసీపీ కన్వీనర్ పూల ప్రసాద్ మృతదేహానికి ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పూలమాలలు వేసి ఘనంగా నివాలర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ మండల కన్వీనర్ పూల ప్రసాద్ మృతి బాధాకరమని తెలియజేశారు.

### కన్వీనర్ పూల ప్రసాద్‌కు

## నివాళులర్పించిన మాజీ ఎంపీ

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** సింగనమల వైసిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ అనారోగ్యంతో మరణించారు. విషయము తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను తూచా తప్పకుండా ప్రసాద్ పాటించారని, పార్టీ బలోపేతానికి శక్తివంచనియ్య లేకుండా కృషి చేశాడని, ప్రసాద్ సేవలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ మరువదని, ప్రసాద్ మరణం పార్టీకి తీరనిలోటని మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. అనంతరం వారికి కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర పడకుండా ఉండాలని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మాజీ ఎంపీ తలారి పేర్కొన్నారు.





### సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు: ఎస్సై రాజ కుళ్లాయప్ప

**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ మండలం లో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుడిబండ పోలీస్ స్టేషన్ ఎస్సై రాజ కుళ్లాయప్ప హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, సాంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.అక్రమ కార్యకలాపాలు నేరంగా పరిగణించబడతాయని, ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామ పెద్దలు, యువత, సంఘాలు పోలీసులకు సహకరించాలని, సమాజంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచిస్తూ . అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

### రైతులందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపిన.. డాక్టర్ ఆర్ఎస్ఎస్



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** రైతులకు ప్రజలకు డాక్టర్ ఆర్ఎస్ఎస్ రామి శెట్టి శివశంకర్ మంగళవారం భోగి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రత్యేక సంక్రాంతి పండుగ మన సమాజంలో ఆనంద స్ఫూర్తిని పెంపొందించాలని, భోగి మంటల కాంతులు ప్రతి ఒక్కరి జీవితాల్లో భోగ భాగ్యాలు నింపాలని, సంస్కృతి సాంప్రదా యాలను మరువక అందరూ కలిసిమెలిసి సంతోషంగా ఈ పండగ జరుపుకోవాలని, ఈ ఏడాదైనా బత్తాయి రైతులకు కలిసి రావాలని భగవంతుని మనసారా కోరుకుం టున్నాను అన్ని అన్నారు. ఈ మకర సంక్రాంతి ఆంధ్ర తెలంగాణ రైతులు ప్రతి ఒక్కరి జీవితాల్లో మరింత ప్రగతితో కూడిన మార్పును తీసుకురావాలని, పండుగ తెచ్చే సంబరాలతో తెలుగు లోగిళ్ళలో,ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రామి శెట్టి శివశంకర్ ఆకాంక్షించారు.

### ఆశా వర్కర్ల ఇంటింటి సర్వే



**అగళి మేజర్ న్యూస్:** మండలంలో యుక్త వయస్సు బాలికలకు 14 ఏళ్లు నిండి 15 ఏళ్లు వయసు కలవారికి గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్ పి వీ టీకా వేయుటకు మంగళవారం ఇంటింటికి వెళ్లి ఆశా వర్కర్లు సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంఎం పాలెం గ్రామంలో ఆశా వర్కర్లు మహాలక్ష్మి, లక్ష్మీ,గంగమ్మ, పుష్పవతి తదితరులు ఇంటింటి సర్వే చేశారు. బడికి వెళ్లే అమ్మాయిలను గుర్తించి వారి పుట్టిన తేదీ, ఆధార్ కార్డు, తల్లిదండ్రుల పేర్లు,ఫోన్ నంబర్లను తదితర వివరాలను సేకరించి నివేదికలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపారు.15 ఏళ్ళు ఉన్నవారికి త్వరలో ఉచితంగా హెచ్ పి వి వ్యాక్సిన్ ను వేయనున్నట్లు వారు తెలిపారు.

### అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఊదుగురు గ్రామంలో సిద్దేశ్వరప్ప కుమారుడు వీరేష్ వయస్సు (36) సోమవారం రాత్రి భార్య పిల్లలతో కలిసి ఇంట్లో పడుకున్నారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో పెట్టినటువంటి పంట ఒక్క తోట దాన్నిమతోటకు నీళ్లు లేక బోర్లను వేయించి 18 లక్ష రూపాయల వరకు అప్పు చేసి పంట పెట్టుబడి చేయడంతో నష్టం చేకూర్చే విధంగా రాబడి రావడంతో పాటు ఎన్ని బోర్లు వేసిన నీళ్లు పడకపోవడంతో అప్పు ఎట్లా తీర్చాలని దిగులు చెంది జీవిత పై విరక్తి చెందినటువంటి తాను, తన ఇంటి బాత్రూం కిటికీ చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏ ఎస్ ఐ ఎం వెంకటరమణ తెలిపారు. విషయం తెలుసుకో అన్న మాజీ జెడ్పిటిసి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు రత్నమ్మ నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ ప్రకాష్, మద్దనకుంట రఘు యాదవ్, భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### ఆపదలో ఆదుకున్న దళిత యువ నాయకులు

అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 13: గత రోజుల క్రింద బైక్ ప్రమాదానికి గురైన మన కుటుంబ సభ్యుడు మంజునాథ కి తన ప్రమాదం గూర్చి తెలుసుకొని తమ వంతు గా మన గ్రూప్ లోని కొంత మంది కొంత రుసుమును కలెక్ట్ చేసి వారి అమ్మ అయినా ఎకాంతమ్మ కు 21,100/- రూ అందజేయడం జరిగిందని, వారి తల్లి విషయం తెలుసుకొని ఇలా స్పందించి సహాయం అందించడం తెలుసుకొని ఎంతో దుఃఖిస్తూ ఈలాంటి సంప్రదాయం కలిగిన మన అంబేద్కర్ కుటుంబనికి ధన్యవాదాలు తెలిపిందన్నారు. ఈ సహాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అంబేద్కర్ శృతి వనం యువ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సిద్దేశ్, వర్మ, డీలర్ నాగరాజు, అంబేద్కర్ స్తుతి మన మాజీ అధ్యక్షుడు మూర్తి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భైరవనగర్ ఇంటికి నిప్పు

- పెట్టిన ముద్దాయి అరెస్ట్
- రూ.లక్ష నష్టం.
- మద్యానికి బానిసై భార్యపై కక్షతో అఘాయిత్యం.
- సీఐ వెంకటేశ్వర్లు

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురము టౌన్ పరిధిలోని భైరవనగర్ 7వ క్రాస్‌లో నివాసముంటున్న మహిళ ఇంటికి నిప్పు పెట్టిన ముద్దాయిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ముద్దాయి మాల రాజు ఏ రామాంజినేయులు (39), తండ్రి మాల ఓబులేసు. ఇతడు రామకృష్ణ కాలనీ, అనంతపురము టౌన్‌కు చెందినవాడు కాగా, ప్రస్తుతం భైరవనగర్ 7వ క్రాస్‌లో నివాసముంటున్నాడు. ఈ ఘటనపై జతీ.చీశీ.13/2026, సెక్షన్ 326(స్త్ర) దీచీూ కింద అనంతపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ శ్రీ వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో, అనంతపురం టౌన్ సీఐ జి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, ఎస్ఐ జి. లక్ష్మణ రావు మరియు సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టి ముద్దాయి ఆచూకీ సేకరించారు. అందిన సమాచారం మేరకు 13.01.2025 మధ్యాహ్నం 12 గంటల



సమయంలో, అనంతపురం టౌన్ సూర్యనగర్ సర్కిల్, ధర్మవరం బస్ స్టాప్ వద్ద ముద్దాయిని అరెస్టు చేశారు.

**కేసు నేపథ్యం:** భైరవనగర్ 7వ క్రాస్‌కు చెందిన బాధితురాలు దాసరి గాయత్రితో ముద్దాయి రెండో వివాహం చేసుకుని కొంతకాలం కలిసి జీవించాడు. అనంతరం మధ్యానికి బానిసై, కుటుంబాన్ని పోషించకుండా తరచూ గొడవలకు దిగేవాడు. ఈ క్రమంలో 10.01.2026 రాత్రి సుమారు 9 గంటలకు గొడవ జరగగా, వేధింపులు తట్టుకోలేక బాధితురాలు తన తల్లి ఇంటికి వెళ్లింది. దీంతో కక్ష పెంచుకున్న ముద్దాయి, పాలిష్టర్ లుంగీకి నిప్పు అంటించి, కిటికీ ద్వారా ఇంట్లోకి విసిరాడు. ఆ మంటలు ఇంట్లో ఉన్న బట్టలు, చెక్క మంచం, ఫ్రిడ్జ్, కిటికీలకు వ్యాపించి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఘటనలో బాధితురాలికి సుమారు రూ.1 లక్ష ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు తెలిపారు.ముద్దాయిని న్యాయస్థానానికి హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

### సంక్రాంతి మారుతున్న పల్లె ముఖచిత్రం..

# మరుగున పడుతున్న సంస్కృతి



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** తెలుగువారి జీవన వైభవానికి, శ్రమజీవుల నిష్కల్మషమైన స్వేదానికి, ప్రకృతి పట్ల మనకు గల అపరిమిత కృతజ్ఞతకు ప్రతిరూపం సంక్రాంతి. ఇది కేవలం కాలచక్రంలో మారే తేదీ కాదు; ధనుర్మాసపు మంచు పొరల సాక్షిగా మొదలై, భోగి మంటల సెగలతో సాగి, కనుమ నాటి కృతజ్ఞతా భావంతో పరిపూర్ణమయ్యే ఒక అపురూప జీవనోత్సవం. ముంగిట రంగుల హరివిల్లులు, గడపకు పసుపు కుంకుమల శోభలు, హరిదాసుల కీర్తనల మధురిమలు, గంగిరెద్దుల సవ్వళ్ళు.. ఇవన్నీ వెరసి మన సంస్కృతికి ఒక నిండుదనం. రైతు ముఖంలో విరిసే నవ్వు, ఆత్మీయ అనురాగాల అల్లిక ఈ పండుగ అసలైన ఆత్మ..



### ఆధునికత వెల్లువలో.. ఆత్మను కోల్పోతున్న పండు..

నేడు ఆధునికత వెల్లువలో సంక్రాంతి తన మూలాలను కోల్పోతోందా అనే సందేహం కలగక మానదు. సంప్రదాయం స్థానంలో ఆడంబరం, ప్రకృతితో మమేకం అవ్వాల్సిన చోట కృత్రిమత్వం, సమూహాల ఉమ్మడి ఆనందం స్థానంలో వ్యక్తిగత వినోదం రాజ్యమేలుతున్నాయి. మన మూలాలను విస్మరిస్తూ సాగుతున్న యాంత్రిక జీవనశైలే ఇందుకు నిదర్శనం..

### మట్టి వాసనను కోల్పోతున్నాం.. విజ్ఞానాన్ని విస్మరిస్తున్నాం!

ధనుర్మాసమంటేనే ప్రకృతికి, మనిషికి మధ్య ఉండే అనుబంధం. వాకిట్లో చల్లే పేడ నీరు క్రిమిసంహారిణిగా పనిచేస్తే, బియ్యపు పిండి ముగ్గులు మూగజీవులకు ఆహారాన్ని అందించేవి. కానీ అపార్ట్‌మెంట్ సంస్కృతి పెరిగాక, పచ్చని నేల కాంక్రీట్ మయమైపోయింది. ఆరోగ్యానిచ్చే పచ్చి మట్టి వాసన స్థానంలో రసాయనాల వాసన వచ్చి చేరింది. అలకడం మర్చిపోయి 'స్టిక్కర్లు' అంటిస్తున్నాం.. ముగ్గు వేయడం మర్చిపోయి 'పెయింట్లు' వేస్తున్నాం. ఇది కేవలం నాగరికత కాదు, మన సంప్రదాయంలో ఉన్న సైన్స్‌ను దూరం చేసుకోవడమే..

### మూగబోతున్న జానపద కళలు..

సంక్రాంతి అంటే కేవలం పిండివంటలు మాత్రమే కాదు.. పల్లె గడప గడపకూ వినిపించే హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్నల ఆశీర్వచనాలు. ఒకప్పుడు 'కళాకారులు'గా గౌరవించబడిన వారు, నేడు 'యాచకులు'గా ముద్ర వేయబడటం బాధాకరం. ఒక్కటి గుర్తుంచుకుందాం.. ఒక కళాకారుడు కనుమరుగైతే, ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక జాతి నాగరికత, తరాల నాటి సంస్కృతి మూగబోతుంది..

### వినోదం పేరిట వ్యసనాలు

?ఒకప్పుడు పండుగ అంటే ఊరంతా ఒక్కటై ఆడుకునే ఆటలు. కానీ నేడు పౌరుషానికి ప్రతీకగా భావించే కోడి పందేలు, కోట్లాది రూపాయల జూదంగా రూపాంతరం చెందాయి. పండుగ సంబరాన్ని మూడు రోజుల మత్తుగా మార్చేస్తున్నారు. నేటి తరానికి పండుగ అంటే కొత్త బట్టలు ధరించడం, సినిమా చూడటం, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం అనే పరిధిలోనే ఉండిపోయింది. మనుషుల మధ్య ఉండాల్సిన ఆత్మీయ అనుబంధాల కంటే, ఆడంబరాల ప్రదర్శనకే ప్రాధాన్యత పెరిగింది.

### కృతజ్ఞతను చాటే 'కనుమ' ఏది?

వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచే మూగజీవాల పట్ల కృతజ్ఞత చాటుకునే రోజు 'కనుమ'. యంత్రాల రాకతో పశువుల సంఖ్య తగ్గడం ఒక ఎత్తు అయితే, ఉన్న పశువుల పట్ల మమకారం సన్నగిల్లడం మరో ఎత్తు. యంత్రాల మీద చూపే శ్రద్ధ, మనకు ప్రాణం పోసే జీవాలపై చూపలేకపోతున్నాం. మన మూలాలను మర్చిపోవడం అంటే, మన అస్తిత్వాన్ని కోల్పోవడమే.

### సంప్రదాయమే మన వారసత్వం

సంక్రాంతి వెనుక ఉన్న ఖగోళ రహస్యాలను, ప్రకృతిలో వచ్చే మార్పులను, ఆ సమయంలో మనం తీసుకునే ఆహారం వెనుక ఉన్న వైజ్ఞానిక విశేషాలను మన పిల్లలకు వివరించాలి.

**కళాకారులే మన అలంకారం:** వారిని ఆదరించడం మన ధర్మం. కళాకారుడు ఆకలితో ఉన్నప్పుడు ఆ సంస్కృతి మనుగడ సాగించలేదు.

**విలువలకే పెద్దపీట :** వ్యసనాలకు, దుబారా ఖర్చులకు దూరంగా ఉండి, విలువలకే పెద్దపీట వేయాలి.

మన సంస్కృతిని కాపాడుకోవడం మన హక్కు మాత్రమే కాదు, భవిష్యత్ తరాల పట్ల మనకున్న సామాజిక బాధ్యత. ఈ ఏడాది సంక్రాంతిని ఆడంబరాల వేడుకగా కాకుండా, ఆత్మీయతలు పంచే 'ప్రకృతి పండుగ గా జరుపుకుందాం.

## ముదిగుబ్బలో నెలకొన్న ట్రాఫిక్ జామ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నిత్యంరద్దీగా ఉండే పట్టణ ప్రధాన రహదారిపై ఉదయం అరగంటకు పైగా ట్రాఫిక్ కారణంగా జామ్ కావడంతో వాహనదారులు, ప్రజలు, ప్రయాణికులు, పాదాచారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.మురుగు కాలువల నిర్మాణం కారణంగా రహదారికి ఇరువైపులా నిర్మాణ పనులు చేపట్టడం, మట్టి, రాళ్లు కుప్పలుగా వేయడం, స్థానిక దొరిగల్లు రహదారిలో కల్వర్టు నిర్మాణం చేపట్టి రహదారిని మళ్లించడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి వాహనాలు ముందుకు వెళ్లలేక ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ట్రాఫిక్ నియంత్రించాల్సిన పోలీసులు అందుబాటులో లేకపోవడం, చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, రహదారిపై నిలిపివేయడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యాపారులు సైతం రహదారులపై క్రయ విక్రయాలు నిర్వహించడం వలన ప్రజలు గుంపులుగా చేరి ప్రమాదాలకు, ట్రాఫిక్కు అంతరాయంగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయి. కొద్ది సమయం ట్రాఫిక్ నిలిచిపోయిన వాహనాలు బారులు తీరి శబ్ద కాలుష్యానికి కారకులుగా నిలుస్తున్నారు. రహదారి సమీపాన గల వ్యాపారులు, కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని మండల కేంద్ర వాసులు కోరుతున్నారు.

## అక్రమ ఇసుక తరలింపుపై జిల్లా అధికారుల విచారణ



**కుందుర్పి (మేజర్ న్యూస్)** కుందుర్పిమండలం మీదుగా అక్రమంగా ఇసుకతరలిస్తున్న వాహనాలపై విచారణ జరిపేందుకు గనులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదినారా యణ మంగళవారం మండలంలో పర్యటించారు. గుండిగానపల్లి ఇసుక రీచ్ నుంచి అక్రమఇసుకతో లారీలు మండలపరిధిలోని ఎన్ వెంక టంపల్లి గ్రామం మీదుగా కర్ణాటకకు తరలిస్తున్నారు.. అక్రమ ఇసుకలారీలు రావడం వల్ల తమకు ఇబ్బందిగా మారిందంటూ ఈనెల1న ప్రజాసమస్యల పరిష్కార వేదికలో స్థానికులు ఫిర్యాదు చేశారు.అందుకు స్పందించిన జిల్లా గనులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సాయంకాలం గుండిగానిపల్లి ఇసుక రీచ్ ను సందర్శించి అనంతరం విచారణ నిమిత్తం వెంకటనంపల్లి గ్రామానికి వచ్చారు. ఇసుక తరలింపుకు లైసెన్స్ రద్దుచేయడం వల్ల మూడురోజుల నుండి ఎలాంటి ఇసుకను తరలించడం లేదని అధికారులు స్థానికులకు తెలియజేసినట్లు స్థానికులు తెలిపారు.





# రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత గమ్యాన్ని చేరండి.!

### – ఆర్జాస్ స్టీల్ ప్లాంట్ నందు జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. రూరల్ పరిధిలోని ఆర్జాస్ స్టీల్ కర్మాగారంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, రూరల్ శివగంగాధర్ రెడ్డి హాజరయ్యారు.ఆర్జాస్ స్టీల్ కర్మాగారంలోని ఉద్యోగులకు,కార్మికులకు రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని మీ యొక్క విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు.ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అన్నారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం రహదారి భద్రతా మనందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్జాస్ స్టీల్ కర్మాగారం ఎండి నరేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత జీవన రక్షణ

### – మెగా ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత జీవన రక్షణ అంటూ మెగా ఇంజనీరింగ్ వారి ఆధ్వర్యంలో రూరల్ పోలీసుల రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో సందర్భంగా బుధవారం రూరల్ పరిధిలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. భద్రత కోసం నియమాలు పాటించే కరపత్రాలను మెగా కంపెనీ వారి సహాయంతో వాహనదారులకు అందజేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా కంపెనీ ఇంజనీర్లు, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

